నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

1

ఆదివారం | జనవరి 28, 2024 | www.navatelangana.com

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దామరచర్ల

తెలంగాణా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దామరచర్ల మండల మహాసభను మిర్యాలగూడలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షులు గా ధనావత్ భోజ్యా నాయక్ ప్రధాన కార్యదర్శి గా ధనావత్ దాశివ ఉపాధ్యక్షులుగా సయ్యద్ పాషా, టి. మట్టమ్మ, కోశాధికారి గా పి.జ్ఞానేశ్వర్ కన్వీనర్‌గా నెహ్రూ నాయక్ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శులు ఎ.చినవెంకన్న, ఎం.శ్రీనివాస్‌రెడ్డిలు వ్యవహరించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి , రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బి.శ్రీనివాసచారి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.చంద్రశేఖర్ హాజరు కాగా వీరితోపాటు మండల సీనియర్ నాయకులు బైరం బాలరాజు, ఎజాజ్ అహ్మద్ ఖాన్, మంగమ్మ, విజయ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుధీర్ కుమార్,కోటయ్య,నరేష్,సందీప్,మోహన్ బాబు,జ్యోతి,శ్రీదేవి,లక్ష్మీ, అరుణ,నాగేశ్వరి,మాధవి తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంకు ఎమ్మెల్సీ ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మలిదశ తెలంగాణ ఉద్యమ రథసారథి,తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ (జేఏసీ) చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం పట్ల తెలంగాణ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్‌నాయక్, మాడ్గుల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద వారు విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ,నిరుద్యోగులు,ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనడానికి కోదండరాం కృషి చేశారన్నారు.కోదండరాం సారథ్యంలో ఉద్యమం ఉధృతమైందన్నారు.తద్వారా రాష్టం ఏర్పాటైందన్నారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఎమ్మెల్సీ పదవీకి ఎంపిక చేయడం ఉద్యమకారులను ప్రోత్సహించినట్లు ఉద్యమకారులు భావిస్తున్నారని చెప్పారు.భవిష్యత్‌లో చేపట్టబోయే ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రావిరాల అంజయ్య, అరుణ, దాసరాజు జయరాజు, పరమేష్, సీతారాములు, మారయ్య, కురంవెంకట్,నారాయణరెడ్డి,డేగ విటి, మనోజ్, హఫీజ్, కుంద శ్రీను, శర్మ, అశ్లం, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు..



పంచాయతీ పాలన ఇక ప్రత్యేకం కానుంది. ఐదేళ్ల పదవి బాధ్యతల నిర్వహించిన పంచాయతీ సర్పంచుల పదవీకాలం ఫిబ్రవరి 1తో ముగియనుంది. 2018లో గత ప్రభుత్వ రూపొందించిన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం వీరి పదవి కాలాన్ని పొడిగించే అవకాశం లేదు. దీంతో ఆయా పంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమించేందుకు ఓవైపు జిల్లా అధికారులు కసరత్తు చేస్తూనే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వం నుండి ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదని జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి నవతెలంగాణకు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పంచాయతీ పాలన ప్రత్యేకమే

- మూడు రోజుల్లో ముగియనున్న పదవీకాలం
- సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులు..!

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలోని 844 గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల మండల స్థాయి అధికారుల జాబితాను అధికారులు ఇప్పటికే తయారు చేసినట్లు సమాచారం. ఎంపీడీవో కార్యాలయం నుంచి ఎంపీడీవో, ఎంపీవో, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ ను నియమించనున్నారు. తాసిల్దారి కార్యాలయం నుండి తాసిల్దార్, నాయబ్ తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్, వ్యవసాయ శాఖలో ఏవో, సీనియర్ అసిస్టెంట్, ఐసిడిఎస్ లో సూపర్వైజర్లు, వివిధ శాఖలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులను ఎంపిక చేయనున్నారు. అదనంగా అవసరమైతే డివిజన్, జిల్లా కార్యాలయంలో కావలసిన హోదా కలిగిన అధికారులను కూడా ఎంపిక చేసి పెద్ద, చిన్న గ్రామపంచాయతీలకు ప్రత్యేక పాలనాధికారులుగా నియమించనున్నట్లు తెలిసింది.

ఇప్పటికే ప్రత్యేక అధికారులు ఉన్నవి ఏడు...

నల్లగొండ జిల్లాలోని 31 మండలాలలో 844 గ్రామపంచాయతీలు ఉండగా 841 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించగా అందులో 7 గ్రామపంచాయతీలలో ప్రత్యేక పాలన నడుస్తుంది. నకరికల్ మండలానికి సంబంధించిన 7 గ్రామ పంచాయతీలలో మండల స్థాయి అధికారులతో పాలన సాగిస్తున్నారు. ఇక ఎన్నికలు నిర్వహించిన గ్రామపంచాయతీలలో 13 మంది సర్పంచులు మరణించగా, ఒకరు రాజీనామా చేశారు. వారి స్థానంలో ప్రస్తుతం ఉపసర్పంచులు బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

డిసెంబర్ నెలలోనే ఆదేశాలు అందినా...

రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని గత డిసెంబర్ నెలలోనే కలెక్టర్లను ఆదేశించిన సంగతి తెలిసిందే. కొత్తగా కొలువుతీరిన రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంసిద్ధత వ్యక్తం చేయకపోవడంతో ప్రత్యక్ష పాలన తప్పదని భావిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలను నిర్వహించడం ఇప్పట్లో సాధ్యం కాదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇటీవల ప్రకటించడంతో ప్రత్యేక పాలన కొనసాగనున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే చర్యలు చేపట్టింది. మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు ఇప్పటికీ అమలులోకి వచ్చినా.. అభయహస్త పథకంలోని ఇతర సంక్షేమ పథకాలను వందరోజుల అమలు చేయాలనే దిశగా ముందుకు వెళుతుంది. మరోవైపు లోక్ సభ ఎన్నికలు రానున్న తరుణంలో పంచాయతీ ఎన్నికల అంశాన్ని పక్కన పెట్టినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ బూతులు ఏజెంట్ల బహిరంగ సమావేశం కూడా లోక్సభ ఎన్నికల నేపథ్యంగానే నిర్వహించినట్లు తెలిసింది.

విద్యా ఆరోగ్య శాఖలను మినహాయించి...

సర్పంచుల పదవీకాలం గడువు మూడు రోజుల్లో ముగియనుండడంతో వారి స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించేందుకు సోమవారం ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చే అవకాశం ఉందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. సర్పంచుల స్థానంలో విద్యా, ఆరోగ్యశాఖ, లను మినహాయించి మండల స్థాయి అధికారుల అందరికి బాధ్యతలను అప్పగించే అవకాశం ఉంది.

అంచెలంచలుగా అభివృద్ధి చేస్తా

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్



నల్లగొండ నియోజక వర్గాన్ని అంచెలంచలుగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర రోడ్లు భవనములు, సినిమా టోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం కనగల్ మండలం దర్వేశి పురం గ్రామం లో 12 కోట్ల 40లక్షల అంచనా తో నిర్మించనున్న మహబూబ్ నగర్-నల్గొండ రోడ్డు పై హై లెవెల్ బ్రిడ్జి పునర్ నిర్మాణం, శంఖు స్థాపన చేసి మాట్లాడారు. కనగల్ వాగు నుండి సరఫరా చేసే ఇసుక రవాణాను నిలిపివేయాలని అధికారులకు సూచించారు. దొరపల్లి నుండి రేగట్టే వరకు రోడ్డు పనులు మంజూరు అయ్యాయని త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. కనగల్ మండలంలో రోడ్డు లేని గ్రామాలకు త్వరలోనే రోడ్డు వేయిస్తానని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లోనే అమలు చేస్తామని పేర్కొన్నారు. మంత్రి పదవి చేపట్టి మొదటిసారిగా గ్రామానికి చేరుకున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి రేణుకా ఎల్లమ్మ దేవాలయం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,గ్రామ సర్పంచ్ చనిగొని అంజమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశవ్యాప్త కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బంద్‌కు సిద్ధం కావాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-చండూరు



కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలు, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో సీఐటీయూ మునుగోడు నియోజక వర్గ స్థాయి విస్తృత సమావేశంసీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రైతులు కార్మికుల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదని ఆరోపించారు భారతదేశ వెలిగిపోతుంది, అచ్చేదిన్ ఆగయా ఆత్మ నిర్భయ భారత్, మేకింగ్ ఇండియా అనే మోసపూరిత నినాదాలు ఇవ్వడం తప్ప జరిగిందేమీ లేదని అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అవినీతి నల్లధనాన్ని తెచ్చి ప్రజలకు 15 లక్షల రూపాయలు అకౌంట్ లో వేస్తామని మాటలు నీటి మూటలు గానే మిగిలాయన్నారు. భారతదేశంలోని సహజ వనరులన్నీ కార్పొరేట్ శక్తుల పరం చేస్తుంది. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు.12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుంది కాంట్రాక్టు విధానం తీసుకువచ్చి కార్మికులను మరింత దోపిడీకి కనీస వేతనం 26వేలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఫిబ్రవరి 16 దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కోసం దశలవారీగా కార్యక్రమాలలో 30 వరకు అన్ని యూనియన్ల జనరల్ బాడీ లు నిర్వహించి యజమానులకు ప్రభుత్వ అధికారులకు సమ్మె నోటీసులు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,సిఐటియు నాయకులు వరికుప్పల ముత్యాలు, జెర్రిపోతుల ధనంజయ్, మోగుదాల వెంకటేశం, కక్కునూరి నగేష్, వివిధ యూనియన్ల నాయకులు రమావత్ కవిత, అన్నే పర్తి వెంకన్న, కత్తుల సైదులు, పాశం లింగయ్య, లింగస్వామి,ముంత వెంకటేశ్వర్లు, మరియమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యువతీ, యువకులు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

యువతీ,యువకులు విద్యార్థులు విద్యలోనే కాకుండా ఆట పాటలతోపాటు అన్ని రంగాల్లోనూ ముందుండాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల యువత లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం ను వెలికి తీసి తగిన ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు స్వస్తి పలికి వివిధ రకాల క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శ్రీను, నెలికంటి నర్సింహా, యం పి టి సి మెంబర్ దేశబోయిన స్వరూప, నర్సింహా, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య, సాయి, విజయ్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి

ఎస్సై శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కేతపల్లి

సమాజంలో పేరుకుపోయిన కుల వివక్షతకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు పోరాడాలని కేతపల్లి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేవీపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో పేరుక పోయినటువంటి కులవివక్షకు వ్యతిరేకంగా మహనీయుల పోరాట స్ఫూర్తితో కుల వివక్షను రూపుమాపటం కోసం సమాజంలోని పౌరులందరూ కృషి చేయాలన్నారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెంది కృత్రిమ మేధస్సుతో రోబోలను తయారు చేసే యుగంలో కూడా సమాజంలో కులవివక్షత పాటించడం దుర్మార్గమైన విషయం అని అన్నారు. సమాజంలో ఉన్నటువంటి కులవివక్షతని రూపుమాపటం కోసం కెవిపిఎస్ చేస్తున్న పోరాటాల్లో అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దేవసహాయం రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల గారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జచిన్న వెంకులు పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, కెవిపిఎస్ మండల కార్యదర్శి వంగూరి వెంకన్న పీసీ అంమ్ జడ్ బొరోజు ఇందిర నాగమణి పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో జిల్లా బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి

- బీసీ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నామినేటెడ్ పదవుల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీలకు ప్రాధాన్యత కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలుపులో 55 శాతం ఉన్న బీసీలు కీలక పాత్ర పోషించారని కానీ ప్రస్తుతం పదవుల పంపకం విషయంలో మాత్రం బీసీలకు అడుగడుగునా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ల కేటాయింపుల ఉమ్మడి నల్గొండ జిల్లాలో జనరల్ స్థానాల్లో కేవలం ఆలేరు తప్ప మిగతా ఎమ్మెల్యే టికెట్లన్ని ఒకే సామాజిక వర్గానికి కేటాయించి బీసీలకు అన్యాయం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ అనుకుంటే కాంగ్రెస్ పార్టీ కూడా అదే రీతిలో వ్యవహరిస్తోందని అన్నారు.సామాజిక న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

పాఠశాలకు మైక్ సెట్ బహూకరణ

నవతెలంగాణ-దామరచర్ల



మండలం లోని గణేశ్ పహాడ్ ప్రభుత్వ పాఠశాలకు శనివారం గ్రామ వార్డు సభ్యుడు రమేష్ నాయక్ రూ 25 వేల విలువైన మైక్ సెట్ బహూకరించినారు. ఈ కార్యక్రమాలో గ్రామ సర్పంచ్ ఆర్ సైదులు జ్యోతి , ఉపసర్పంచ్ క్రిష్ణ ,ఎస్ ఎం సి చైర్మన్ నర్సింహ, గ్రామ పెద్దలు ధర్మ, శేత్స, సుక్య , కాళు, పోన్స్ నాయక్ ,చలపతి ప్రధానోపాధ్యాయులు గోజీత నాయక్, ఉపాధ్యాయులు, బాలక్రిష్ణ, కిరణ్, నారాయణ, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ ఆశయాలను నెరవేర్చాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



గంగాధర్ ఆశయాలను నెరవేర్చాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం స్థానిక రౌండ్ వద్ద గంగాధర విగ్రహానికి జెడ్పీటీసీ తిప్పన విజయ సింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ మెరుగు రోశయ్య, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ ఆలీ, దీరావత్ స్కై లాబ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మక్దూం పాషా, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గంగాధర్ సేవలు మరువలేనివి

మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరునగర్ గంగాధర్ చేసిన సేవలు మరువలేనిదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి అన్నారు. గంగాధర్ నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక రాజీవ్ భవన్లో గంగాధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు ఆయన ఎంతో కృషి చేశారు అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈనాయకత్ ఖాన్, పైడిమర్రి నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పొదిల వెంకన్న, ఎంపీటీసీలు వంకాయలపాటి చలపతిరావు, ఇజ్రాయిల్, డిసిసిబి మాజీ డైరెక్టర్ సజ్జల రవీందర్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్కా రెడ్డి, జానపాటి రవి, నీరుకంటి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చింతపల్లి



కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్ బందును జయప్రదం. చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా వెంకటయ్య కోరారు.శనివారం చింతపల్లి మండలంలో నిర్వహించిన ఆ సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చిన పదేండ్లకాలంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించిందని విమర్శించారు. కార్మికులు అనేక త్యాగాలతో పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు..ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నాగటి నాగరాజు, ఆశావర్కర్లు తిరుగుల్ల.పుష్పలత,దీనవోని. నవ్య సుంకోజ్, పద్మారెడ్డి, మౌని లావణ్య, గడల. విమల, జబ్బు పార్వతి, నేనావత్ జ్యోతి, కట్ట విజయ పాల్గొన్నారు.

ఆశావర్కర్ల మండల కమిటీ ఎన్నిక

ఆశావర్కర్ల చింతపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా 21. మందితో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా తిరుగుల్ల.పుష్పలత, ఉపాధ్యక్షులుగా ఎస్.పద్మ, డి.లావణ్య, ప్రధాన కార్యదర్శిగా గాడెళ్ల విమల, సహాయ కార్యదర్శులుగా జబ్బు పార్వతి,దీనవుని నవ్య, కోశాధికారులుగా నేనావత్ జ్యోతి., కట్ట విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్


నవతెలంగాణ-నల్గొండటౌన్



బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని వారి మోసాలను ప్రజలకు వివరించాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ విమర్శించారు. శనివారం నల్గొండలో జరిగిన భువనగిరి, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయడంలో బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపుతుందని విమర్శించారు. ఫిబ్రవరి మొదటి వారంలో నల్గొండ, భువనగిరిలలో విభజన హామీల అమలు కేంద్ర ప్రభుత్వ వివక్షపై సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ సకల జన సేనాని ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాంతో పాటు తెలంగాణ ఉద్యమ నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పల్లె వినయ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, ప్రధాన కార్యదర్శి దొంతి రెడ్డి శ్రీనివాసరెడ్డి, బోనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ, కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎర్ర వీరన్న వెంకట్ రెడ్డి, విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ వీరానాయక్,ప్రశాంత్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోఆర్డినేటర్ సత్యం, నాయకులు పులి పాపన్న, బత్తులకూరి గోపి గౌడ్, డప్పు గోపి, నగరగంటి నరేందర్, మహిళా జన సమితి నాయకులు లక్ష్మి అనిత, క్రాంతి పాపిరెడ్డి, కట్ట సైదులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

మహనీయుల స్ఫూర్తితో ఉద్యమాలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



బాబాసాహెబ్ అంబేద్కర్ ,జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ చేసిన ఉద్యమాలు నేటి తరానికి ఆదర్శమని రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీ రామో జు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నార్కట్ పల్లి పట్టణంలో శనివారం కేవీపీఎస్ జిల్లా నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కుల వివక్షత , అంటరానితనం , ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ ల కోసం కెవిపిఎస్ అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించిందన్నారు. నేటికీ దళితుల మీద జరుగుతున్న దాడులను దౌర్జన్యాలను తిప్పి కొట్టడానికి అనేక ఉద్యమాలు చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి రజక సంఘం జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు,చింతపల్లి బయన్న, నన్నేసాబ్, యాదగిరి రెడ్డి దండు నాగరాజు, బ్రమ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కట్టంగూర్

జనవరి 27బీ మండల కేంద్రంలోని సాందీపని ఇంగ్లీషు మీడియం పాఠశాలలో నేడు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కట్టంగూర్ కు చెందిన జనరల్ ఫిజిషియన్, క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ కంచర్ల హరీష్ తెలిపారు. సాందీపని పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత మల్టీ స్పెషాలిటీ క్యాంపు ను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరం క్యాంపునకు జనరల్ ఫిజీ షియన్, క్యాన్సర్, స్పెషలిస్టు, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మాధవి రుద్రా, డాక్టర్ హబితాలు పాల్గొంటారని తెలిపారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-నూతనకల్

లయన్స్ క్లబ్ మండల ఆధ్వర్యంలో శరత్ సూపర్‌స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వారి సౌజన్యంతో శనివారం మండల కేంద్రంలోని మాత జనరల్ హాస్పిటల్‌లో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని ఆ క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ నాగుల్‌మీరా తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి హాజరై గ్రామీణ ప్రాంతంలో లయన్స్ క్లబ్ వారి ఇలాంటి సేవలు అభినందనీయమనికొనియాడారు.సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ ఏలేటి నారాయణరెడ్డి, కోశాధికారి లయన్ బందు కృష్ణయ్య, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ సాబాది వెంకటరెడ్డి,హాస్పిటల్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు పండ్లు పంపిణీ చేసిన సర్వేయర్

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రానికి చెందిన భూమిపుత్ర లైసెన్స్‌డ్ సర్వేయర్ చింత రవి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆలేటి అటం అనాథాశ్రమంలోని 50 మంది వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటారు.ఈ సందర్భంగా సర్వేయర్ రవి మాట్లాడుతూ వారి పుట్టినరోజు సందర్భంగా అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిర్రబోయిన వెంకన్న, విప్లవ్, వజ్జే నాగరాజు, ఉపేందర్, లింగస్వామి, తిరుమల్, శైలేందర్, సందీప్ పాల్గొన్నారు.



కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీలతో పాటు ప్రత్యేకంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం స్థానిక కల్లుగీత కార్మిక సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏల్గూరి గోవిందు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు గ్రామపంచాయతీ తీర్మానం ఆధారంగా రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా 30 రోజుల లోపు ఇస్తామన్నారని తెలిపారు. జనగాం జిల్లాకు పాపన్న జిల్లాగా పేరు మారుస్తామన్నారని చెప్పారు. పెన్షన్ ప్రస్తుతం ఇస్తున్న గీత కార్మికులతో పాటు 50 ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికునికి నెలకు రూ.4వేలు చేయూత పెన్షన్ ఇస్తామని, బెల్ట్ షాపులు రద్దు చేస్తామని చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేయాలని కోరారు.ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం నెలకొల్పడం,గీత కార్మికుల ఉపాధి మెరుగుపర్చడం, కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయడం, వృత్తిలో ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కార్పొరేషన్ నుండి ఇచ్చే ఆర్థికసాయం వెంటనే ఇవ్వాలని కోరారు.ప్రతి కల్లు షాప్‌కు ఐదెకరాల భూమి ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని భిక్షం, జిల్లా సహాయకార్యదర్శి ఉయ్యాల నగేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుణగంటికృష్ణ,జెర్రిపోతుల కృష్ణ, బట్టిపల్లి నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డేను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం శనివారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని తెలిపారు.ఇటీవల జరిగిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారని గుర్తు చేశారు.ఎస్పీని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి తదితరులు ఉన్నారు.



కోదాడ పురపాలక సంఘం చైర్మెన్,వైస్‌చైర్మెన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- 29 మంది వార్డు కౌన్సిలర్లు మద్దతు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం శనివారం ప్రవేశపెట్టారు.29 మంది కౌన్సిలర్లు మద్దతు తెలపడంతో మున్సిపల్ చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్‌పై అవిశ్వాసం నెగ్గిందని ఎన్నికల అధికారి ఆర్.సూర్యనారాయణ తెలిపారు.35 మంది వార్డు కౌన్సిలర్లలో ఒక కౌన్సిలర్ మృతిచెందగా, మరొక కౌన్సిలర్ కల్లూరి పద్మజ అందుబాటులో లేకపోవడంతో, 33 మంది వార్డు కౌన్సిలర్ల లో అవిశ్వాస తీర్మానానికి హాజరయ్యారు.వారిలో 29 మంది అవిశ్వాస తీర్మానంలో మద్దతు పలకడంతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. నలుగురు కౌన్సిలర్లు ఎవరికి మద్దతు పలకకపోవడం విశేషం.భారీ పోలీసు బందోబస్తు మధ్య అవిశ్వాసతీర్మానం నిర్వహించారు. చైర్మెన్‌రేసులో సామినేని ప్రమీలరమేష్, వైస్‌చైర్మెన్‌గా కందుల కోటేశ్వర్‌రావు రేసులో ఉన్నట్టు సమాచారం.





అమరేందర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామం తిరుమలహిల్స్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట అమరేందర్‌రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి మృతి చెందారు.ఈ మేరకు శనివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరై భౌతికకాయానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, తుంగతుర్తి నియోజకవర్గం మైనార్టీ చైర్మెన్ హఫీజ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జమీలాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మూల అశోక్‌రెడ్డి, దానయ్య, కిషన్‌రావు, మాజీ ఎంపీటీసీ దుప్పెల్లి అబ్బాస్, కందుకూరి లక్ష్మయ్య,సోమనర్సయ్య, చింతకాయలసుధాకర్, గజ్జి లింగయ్య పాల్గొన్నారు.

సృజనాత్మకశక్తిని వెలికితీసేందుకు చెకుముకి పోటీలు దోహదం

నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు,వారిలో దాగున్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి,శాస్త్రీయ ఆలోచన,పరిశీలన,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి,సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతో దోహదపడుతుందని తుంగతుర్తి ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,ఎంఈఓ బోయిని లింగయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ ఎడ్ల గోపయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు.ఈ మేరకు సైన్స్ మన జీవితంలో ఒక భాగమని,ఏదైనా అభివృద్ధి చెందుతున్న దేశం యొక్క విజయం దాని శాస్త్రీయ పురోగతి ద్వారా కొలవబడుతుందన్నారు.నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులను శాస్త్రీయ దృక్పథం వైపు మళ్ళించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని,విద్యావ్యవస్థలో నాణ్యత పెంచి,మౌలిక వసతులు కల్పించి వారి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలల వివరాలు ఇంగ్లీష్ మీడియం విభాగంలో వెలుగుపల్లి టీఎస్ఆర్ఎస్ బాలుర గురుకుల పాఠశాల, తెలుగు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారం, ప్రయివేట్ పాఠశాలల స్థాయిలో తుంగతుర్తి మేరీమదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రథమస్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్టు తెలిపారు.ఈ మేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీపీ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య,అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం గురువయ్య, రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి, భాస్కర్, మండల పరిధిలోని వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు

నవతెలంగాణ-మద్దిరాల

ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు.శనివారం మండలంలోని రెడ్డిగూడెంలో పశువైద్యశాలతో పాటు,ప్రాథమిక పాఠశాలలోని అదనపు తరగతి గదులు,ఎస్సీ కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తమ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లలో రెండు పథకాలు అమలులోకి వచ్చాయన్నారు.త్వరలోనే అన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు.గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది కాబట్టే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.నేను ప్రజల మనిషిని అని, వారి మధ్యే ఉంటానన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీకి తన నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జెడ్పీటీసీ కన్నా సురాంభ వీరన్న, జిల్లా నాయకులు నాగెల్లి అరుణ్‌కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్‌రావు, రెట్నేని శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బరపటి ఉపేందర్,ఎంపీటీసీ నాగెల్లి శ్రీలతశ్రావణ్‌కుమార్, జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు,తహసీల్దార్ అమీన్ సింగ్,ఎంపీడీవో సరోజ, ఏఓ వికాస్‌పాటిల్, మండల పశు వైద్యాధికారి అసీఫా,ఎంపీఓ రాజేష్, ఉపసర్పంచ్ ఉమా రవీందర్‌రావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దగ్గుల మల్లయ్య యాదవ్,నాయకులు కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.





'సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-మునగాల

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు కోరారు.శనివారం నేలమర్రిలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు నష్టం చేసే భారత న్యాయసంహిత చట్టంలోని సెక్షన్ 106(1)(2) ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సెక్షన్‌తో డ్రైవర్‌లకు రూ.7లక్షల వరకు జరిమానా, పదేండ్ల జైలుశిక్ష పడుతుందన్నారు.ఈ చట్టం అమల్లోకి వస్తే డ్రైవర్ల బతుకులు జైలు పాలవుతాయన్నారు. హిట్ అండ్ రన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, లారీ డ్రైవర్లు కె.ఈదయ్య, బి వీరబాబు, జి. వెంకన్న, కె వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు బి.మహేష్,గోపి,ఆర్.నాగేశ్వరరావు, ఆర్.సోమన్న, సీహెచ్.బోసు, జి.రవి, సీహెచ్.లక్ష్మణ్, ట్రాక్టర్ డ్రైవర్ఎం.జాను,బి.వెంకటేశ్, బి.పాండు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో క్విజ్‌పోటీలు

నవతెలంగాణ-మునగాల

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శనివారం శాఖా గ్రంథాలయంలో గ్రామస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రజ్ఞ హైస్కూల్, జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల, ది మునగాల పబ్లిక్ స్కూల్, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణగూడెం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో మొదటి బహుమతి ప్రజ్ఞ హైస్కూల్, రెండో బహుమతి ది మునగాల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు గెలుచు కున్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి డి.లలితాదేవి మాట్లాడుతూ క్విజ్ పోటీలు విద్యార్థుల్లోని జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. కార్యక్రమం నిర్వాహకులుగా జిల్లేపల్లి మహేష్, గండు సతీష్, గోపాల్‌రెడ్డి, ఈశ్వర్,పవన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయలక్ష్మి, సతీష్, ,బాబురావు, అంబేద్కర్,మురళీమోహన్,అటెండర్ అనంతల శ్రీను పాల్గొన్నారు.



యూరియాను తక్కువ మోతాదులో వాడాలి

నవతెలంగాణ-చిలుకూరు

రైతులు యాసంగిపంటలో యూరియాను తక్కువ మోతాదులో వాడాలని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. శనివారం వ్యవసాయ క్షేత్రంలో భాగంగా మండలకేంద్రంలోని కొండాసోమయ్య, బెల్లంకొండభుజంగరావు వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. వరికి చీడపీడలు ఎత్తుగా పెరగకపోవడం భూసారం తగ్గి భవిష్యత్‌లో దిగుబడులు తగ్గిపోయే ప్రమాదంలాంటి కారణాలు యూరియాను అధికంగా వాడడమేనన్నారు.ఎక్కువ మోతాదులో యూరియాను వాడడం వల్ల అగ్గితెగులు వచ్చే ప్రమాదం ఉందన్నారు.అంతేకాకుండా ఆలస్యంగా వేసిన పలకలలో ఎటువంటి లాభం ఉండదన్నారు.అందుకే యూరియాను అవసరమైన మోతాదులో మూడుసార్లు మూడు దఫాలుగా ఎకరానికి 25 కేజీల చొప్పున వాడడం వలన చీడపీడలు తక్కువగా ఆశిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు చంద్రశేఖర్,శిరీష, రైతులు పిల్లుట్ల కనకయ్య, గుజ్జుల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్గో బస్సును ఢీ కొట్టిన కారు

నవతెలంగాణ-చివ్వెంల

కార్గో బస్సును ఇన్నోవా కారు ఢీ కొట్టిన సంఘటన శనివారం మండలంలోని అక్కలదేవిగూడెం శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... అంగన్వాడీ పాఠశాలలో గుడ్లు,పిండి పంపిణీ చేసేందుకు చందుపట్ల నుండి వస్తున్న కార్గో బస్ అక్కలదేవిగూడెం శివారులోని ఎస్సారెస్పీ కాల్వ వద్ద అక్కలదేవిగూడెంలోకి వెళ్లేందుకు బస్సును మలుపుతుండగా ఖమ్మం నుండి హైదరా బాద్ వైపు వెళ్తున్న ఇన్నోవా కారు స్పీడ్ కంట్రోల్ కాకపోవడంతో మళ్లుతున్న బస్సును ఢీ కొట్టిందని తెలిపారు.ఈ సంఘటనలో ఎలాంటి ప్రమాదం కలుగలేదని సంఘటనాస్థలానికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారని తెలిపారు.





మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా కలెక్టర్ నుండి అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన్ను శనివారం సన్మానించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నవీన్‌కుమార్ మాట్లాడారు.విధుల పట్ల అంకితభావానికి నిదర్శనమనమే ఈ అవార్డ్ అన్నారు. ఉత్తమ సేవలందించి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందడం సంతోషించదగ్గ విషయ మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షులు జిలకర రామస్వామి,పట్టణ అధ్యక్షులు కర్రీ సతీష్‌రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్‌బాబు, తక్కెళ్ల నాగార్జున అమరవరపు వెంకటేశ్వర్లు, బొజ్జాపవన్, బచ్చలకూరి నవీన్ పాల్గొన్నారు.

అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 సంవత్సరానికిగాను బ్లాక్ డెవలప్‌మెంట్ ప్రణాళిక అమలు కోసం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి దోహదపడేవిధంగా ప్రణాళికలు అమలు చేయనున్నట్టు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వంలోని అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికలు అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, మండల స్థాయి అధికారులు ,ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఘనంగా ఎలక్ట్రీషియన్ డే

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలో ఎలక్ట్రీషియన్,టెక్నీషియన్ యూనియన్ అధ్యక్షులు కటకం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ఎలక్ట్రిషన్ డే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్బును కనుగొన్న థామస్ అల్వా ఎడిషన్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం జరుపుకున్నట్టు తెలిపారు.ఈ మేరకు వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఎలక్ట్రిషన్ సభ్యులకు లేబర్‌కార్డు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మెకానిక్ కటకం అశోక్, తుంగతుర్తి టౌన్ అధ్యక్షులు మదూరి ప్రవీణ్, అంబటి బుచ్చయ్య, కటకం బ్రహ్మచారి, కటకం వెంకన్న, తాటిపాముల ఉపేంద్ర చారి ,కటకం రవి, మల్లెపాక సుధాకర్, ఇస్లావత్ రవి,షేక్‌యాకు, గుణగంటి రమేష్,కటకం యువరాజ్ ,నారాయణ దాసునర్సయ్య, నరాల సురేష్‌రెడ్డి ,చిత్తలూరి వరుణ్, కేశగాని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..



తుంగతుర్తిలో..

నేరేడుచర్ల: నేరేడుచర్లలోని జాన్‌పహాడ్ రోడ్డులో గల ఎలక్ట్రికల్ చౌరస్తా దగ్గర మండలంలోని ప్రయివేట్ ఎలక్ట్రీషియన్స్ యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి జాతీయజెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా సీనియర్ ఎలక్ట్రిషన్స్ మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిసన్ అనే శాస్త్రవేత్త బల్బు కనిపెట్టిన రోజు జనవరి 27 నుఎలక్ట్రిషన్ డే గా ఎలక్ట్రిషన్ సోదరులు జరుపుకుంటున్నారని,ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించార్చు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వంగాల రవీంద్రాచారి, ప్రధాన కార్యదర్శి ఓరువాల రాంబాబు, వెంకటాచారి, రాచమల్ల నరేష్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రామరాజు ,సత్యనారాయణ, పాండు, రాజుచారి, రామయ్య, కీతా వెంకటేశ్వర్లు, నరసయ్య, రాజు, రామకృష్ణ ,ఏసు పాదం, రమేష్ ,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు వివిధ హోదాల్లోనియమించబడ్డ జూనియర్ లెక్చరర్స్‌కు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.తమ విధుల పట్ల శ్రద్ధ వహిస్తూ ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని కోరారు.ఈ మేరకు 711 స్టేట్ కౌన్సిలర్ గా పి.నాగయ్య, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.గణేష్, జాయింట్ సెక్రెటరీగా పి.ప్రదీప్ ,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జె. దయాకర్, సూర్యాపేట జిల్లా మహిళాసెక్రెటరీగా పి.అనిత నియమించబడ్డారు.ఈ మేరకు వారిని ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు.



బస్సు జాతాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



హైదరాబాద్ నుండి ప్రారంభమైన తెలంగాణ ప్రజానాట్యమండలి, రాష్ట్రస్థాయి బస్సుజాతాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. హైదరాబాద్ నుండి వరంగల్ వరకు సమానత్వం, సమాజ మార్పు, సమస్యల సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను చైతన్య పరుస్తూ, తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ముగ్దమ్, సురవరం ప్రతాపరెడ్డి, సుద్దాల హనుమంతు, కాలోజి నారాయణరావు, అమర కళాకారుల స్థూపాలకు విగ్రహాల వద్ద నివాళులర్పిస్తూ సభలు, ర్యాలీలు బస్సుజాత సందర్భంగా ఉంటాయని పేర్కొన్నారు. కవులు, కళాకారులు, అభ్యుదయ వాదులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన సీపీఐ(ఎం)నాయకులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలములోని ముస్త్యాలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో 15 మంది పిల్లలు చదువుకుంటున్నారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ ఈ స్కూల్లోని స్లాపు పై నుండి పెచ్చులూడిఎ ̆డుతున్నాయన్నారు. వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గంటేపాక చంద్రయ్య, పసునాది దేవయ్య చందు, కళ్లెం సామ్సన్, గంటె పాక మధు, గంటే పాక బాలయ్య, కళ్లెం సోలమన్, గంటే పాక వెంకటేష్ పాల్గొన్నారు.

29న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి

నవతెలంగాణ-భువనగిరి



విద్యార్థులకు స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్లో పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ఈనెల 29న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ .మూర్తి కోరారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ అధ్యక్షతన నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, కేజీబీవి, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం టీఆర్ఎస్ కేవలం ఆర్భాటం చేస్తూ సంక్షేమ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతున్నామని ప్రచారం నిర్వస్తు న్నారు తప్ప పెంచిన మెస్ చార్జీలు అమలు చేయలేకపోయారన్నారు. 16 నెలలుగా సంక్షేమ హాస్టల్ కు సంబంధించిన మెస్, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వనం రాజు జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, వేముల నాగరాజులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ వార్షికోత్సవం

- హాజరైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారంలో ఉన్న మోడల్ స్కూల్ అన్యువల్ డే సందర్భంగా శనివారం ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 2013 భువనగిరి పార్లమెంటు పరిధిలో తాను ఎంపీగా 26 మోడల్ స్కూల్స్ శంకుస్థాపన చేశానని అన్నారు.ఈ పోటీ ప్రపంచంలో అబ్బాయిల కన్నా అమ్మాయిలే ప్రతి ఒక్క రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.ఈ మోడల్ స్కూల్స్ నుంచి డీఆర్డీఓ కేంద్ర ప్రభుత్వ సంస్థలో సైంటిస్ట్గా పని చేస్తున్న అమ్మాయిని ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి వైసిపి ఉప్పు భద్రయ్య



మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం గౌడ్ ఆర్డిఓ కేఎంవి జగన్నాధ రావు తహసిల్దార్ హరికృష్ణ ఎంపీడీవో సందీప్ కుమార్ మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి వార్డు కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి చౌటుప్పల్ బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి బోయ దేవేందర్ సుర్వి నరసింహ గౌడ్ ఎంపీటీసీలు జెల్ల ఈశ్వరమ్మవెంకటేశం,చింతల వెంకటరెడ్డి,గుండు మల్లయ్య గౌడ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దీప పాల్గొన్నారు

మహాలక్ష్మి పథకం అమలును పర్యవేక్షించిన ఆర్టీసీ ఈడీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రాష్ట్ర ప్రభుత్వం మహిళలకోసం తొలిసారిగా అమలు చేస్తున్న సంక్షేమ పథకం మహాలక్ష్మి పథకంను తెలంగాణ, హైదరాబాద్ జోన్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ పురుషోత్తం శనివారం యాదగిరిగుట్ట డిపోను సందర్శించి పథకం అమలవుచున్న తీరును పరిశీలించారు. పథకం అమలు పై సంతృప్తి వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట డిపోలో అన్ని విభాగాలను తనిఖీ చేసి ఉద్యోగులకు కావలసిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కొండపైకి వెళ్లి భక్తులకు దేవస్థానం వారి సహాయంతో నడుపుతున్న ఉచిత బస్సుల విషయం పై దేవస్థాన ఈఓ తో సమావేశం నిర్వహించారు. కొండపైకి నడుపుతున్న ఉచిత బస్సులు ఉపయోగించుకొనే భక్తుల సౌకర్యం కొరకు కొండపైన బస్ స్టాండ్ నందు భక్తులు క్యూలైన్ ద్వారా బస్సులు ఎక్కేవిధంగా రైలింగ్ సౌకర్యం కల్పించాలని ఆయన ఈఓ ను కోరారు. కొత్త బస్టాండ్ పరిశీలించి ప్రయాణికుల సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలోనల్లగొండ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎస్.మాధవి, యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, ఇతర డిపో అధికారులు, హైదరాబాద్ జోన్ ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్ టౌన్గా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్రూరల్



చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్ టౌన్గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో తంగడపల్లి రోడ్డు నుండి బంగారిగడ్డ వరకు సీసీరోడ్డును శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్ కు అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీని మోడల్ టౌన్గా తీర్చిదిద్దుతానని చెప్పారు.కౌన్సిలర్లు ఏ పార్టీ అని చూడకుండా అందరికీ సమన్యాయంగా అభివృద్ధి నిధులు కేటాయిస్తానని అన్నారు.తక్షణమే మున్సిపల్ కమిషనర్ ప్రతి వార్డుకు అధికార,ప్రతిపక్ష పార్టీ అని తేడా లేకుండా కౌన్సిలర్లకు సమానంగా నిధులు కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెండి రాజు వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ వార్డు కౌన్సిలర్లు బాబా షరీఫ్,సందగళ్ళ విజయసతీష్ గౌడ్,ఉబ్బు వరమ్మ వెంకటయ్య, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, నాగరాజు,కొరగోని లింగస్వామి, బండమీది మల్లేష్ మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి,పంచాయతీ రాజ్ డీఈ బాలచందర్ నాయకులు హన్నుబాయ్, పిల్లలమరి శ్రీనివాస్ నేత,మాజీ ఎంపీపీ చిక్క నరసింహ,చింతల వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,ఎండి జానీ బాబు,రహీం పాషా,చింతల సాయిలు,తిరుపతి రవీందర్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి శ్రీమాన్ సురేందర్మాన్ లోనియా కృషి ప్రశంసనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలం కొలనుపాక గ్రామాభివృద్ధికి కోసం , జైన దేవాలయం చైర్మెన్ జైనరత్న శ్రీమాన్ సురేందర్ మాన్ లోనియా కృషి ప్రశంసనీయమని, ఆయన అకాల మరణం తీరని లోటు అని మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య అన్నారు. కార్వాన్ ధారావుడి సంతాప సభలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మోత్కూరి అయిలయ్య మిత్రబృందం కలిసి నివాళులు అర్పించారు. అనంతరం అయిలయ్య సభలో మాట్లాడుతూ సురేంద్రమాన్ లోనియా చనిపోవడం గ్రామానికి తీరనిలోటని ఆయన అన్నారు. కొలనుపాక గ్రామంలో హెూమియోపతి హాస్పటల్ నిర్మాణం, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో లైబ్రరీ బిల్డింగ్ ,గ్రామంలోని వాటర్ ప్లాంట్, గ్రామపంచాయతీకి ట్రాక్టర్, గ్రామంలో వీధి స్టేట్ లైట్లు, దుర్గమ్మ గుడికి ఆర్థిక సాయం, హై స్కూల్ ప్రహరీ గోడకు ఆర్థిక సాయం,ఆలేరు పట్టణంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం, డయాలసిస్ సెంటర్ ,ఏర్పాటుకు నిధులు ఇచ్చిన దాత అని కొనియాడారు. పేద ప్రజల కోసం ఎనేలేని సేవ చేసిన మహెూన్నతమైన వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, రఘుపతి రెడ్డి, ఆకుల శ్రీనువాస్, నీల ప్రభాకర్ రావు, నీల మురళి, భైరి విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

కూరెళ్లకు ఘన సత్కారం

నవతెలంగాణ-రామన్నపేట



పద్మశ్రీ అవార్డు గ్రహీత కురెళ్ళ విఠలాచార్య ను శనివారం మండలంలోని ఎల్లంకి గ్రామంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు శాలువాతో సత్కరించి, గ్రంథాలయానికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పల్లెటూరులో ఉంటూ సాహిత్య సేవ చేస్తూ, పేద విద్యార్థులకు, యువజనులకు అరుదైన గ్రంథాలను అందుబాటులో ఉంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కూరెళ్ళ విఠలాచార్యను పద్మశ్రీ అవార్డు వరించడం అభినందనీయమని శ్యాంసుందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం లు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతంశెట్టి రవీందర్, బిజెపి నగరికల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకరికంటి మొగులయ్య, అశోక్, రామకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, మాదూరి ప్రభాకర్ రావు, బిజెపి మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ గౌడ్, చిట్యాల టౌన్ అధ్యక్షులు కూరల శ్రీను, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏలూరు శ్యామ్ సుందర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చానకొండ మల్లికార్జున చారి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు దుర్గయ్య, చిక్కు బాబురావు, రాజు, గండికోట హరీష్, వీరయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్రూరల్



చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామానికి చెందిన భూతం లింగస్వామి అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. భూతం లింగస్వామి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న సరళ మైసమ్మ ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు సమకూర్చిన16,000 వేల నగదు ఆర్థిక సహాయాన్ని భూతం లింగస్వామి భార్య పూజకు ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అర్థ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జర్పుల భాస్కర్ నాయక్ కార్యదర్శి రాసాల మహిపాల్ యాదవ్ కోశాధికారి నల్లబోతు యాదగిరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని లోతుకుంట మోడల్ స్కూల్ 2024 -25 విద్యాసంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశానికి, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్న ఖాళీలను ఆన్లైన్ ద్వారా భర్తీ చేయనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గోరంట్ల రాము శనివారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈనెల 22 వరకు ఆన్లైన్లో లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థులకు 150 రూపాయల ఫీజుతో, ఓసి విద్యార్థులకు రూ.200 రుసుము ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఆధార్ కాపీ, పాస్ పొటోతో దరఖాస్తు చేసుకొని ఆన్లైన్ ప్రింట్ కాపీని పాఠశాల కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండలంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ని కలిసి మోత్కూరు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సంక్షేమ కళాశాల వసతి గృహం మంజూరు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మోత్కూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే అడ్డగూడూర్, మోత్కూర్, అమ్మనబోలు, ఆత్మకూరు మండలాల విద్యార్థులకు ఉన్నతమైన విద్యా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ నాయకులు వంశీ కుమార్, నాని, ఉప్పల వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మున్సిపాలిటీ లోని 3వ వార్డు కు చెందిన ఒగ్గు సుదర్శన్ ఇటీవల మృతిచెందాడు. మృతుని కుటుంబాన్ని శనివారం బీఆర్ఎస్ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి పరామర్శించి, 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బూడిద వెంకటేష్, బూడిద కుమార్, బూడిద ప్రశాంత్, బూడిద గణేష్, పులిగిల్ల శివ, మోత్కుపల్లి రాము, ఒగ్గు ఆనందం తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా మహేందర్ లాల్

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శనివారం నూతన ఎస్సైగా డి మహేందర్ లాల్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కుషా యిగూడల ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తిస్తూ బదిలీపై వలిగొండకు వచ్చారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా నని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారు మధ్యవర్తులను సంప్రదించకుండా నేరుగా ఎస్సైని సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోగలరని అన్నారు.

పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్రూరల్

చౌటుప్పల్ పట్టణం లక్కారంలో పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ డైరీలను శనివారం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేను పీఆర్టీయూ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు వర్కాల కిషోర్ కుమార్, రేగట్టే రాజిరెడ్డి , జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ మోటే సత్తయ్య రాష్ట్ర కార్యవర్గ బాధ్యులు భీమిడి ఉపేందర్ జీ.కె.ఆర్ మాధవరెడ్డి,జి.భాస్కర్, పి.కృష్ణ జిహెచ్ఎం శివకుమార్,వెంకటయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలనేరస్థులకు న్యాయ సహాయం

నవతెలంగాణ-భువనగిరి

దేశవ్యాప్తంగా జైళ్లలో బాలనేరస్తులను గుర్తించి వారి కేసులలో కావాల్సిన న్యాయ సలహా సహాయం అందించటానికి ఈ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు దశరథ రామయ్య తెలిపారు.శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కార్యదర్శి అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కే దశరథ రామయ్య భువనగిరి సబ్ జైలులో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల సూచనల మేరకు రిస్టోరింగ్ యూత్ కార్యక్రమాలను నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్. జైపాల్, పారా లీగల్ వాలంటీర్లు కొడారి వెంకటేశం, బి. రాంబాయి, జైలు సిబ్బంది అనిల్ పాల్గొన్నారు.

యువకుని అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన సంఘటన యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో శనివారం జరిగింది. సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం ..ఉదయం సమయంలో మల్లాపూర్ గ్రామానికి చెందిన పుచ్చుల మధు (21) తన వ్యవసాయ బావి వద్ద అనుమానాస్పద రీతిలో చెట్టు కి ఉరేసుకొని చనిపోయి ఉన్నాడు. తండ్రి గుర్తించి పోలీసుకులకు సమాచారమిచ్చాడు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీజేపీ కైవసం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

- మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం గౌడ సంఘం ఫంక్షన్ హాలులో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆయన హాజరై మాట్లాడుతూ గల్లీలో ఎవరన్నా ఢిల్లీలో మోడీ ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని,పేదల సంక్షేమమే మోడీ దయమని అన్నారు. రాష్ట్రంలో 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిధులు లేక దిక్కు తోచని స్థితిలో ఉందన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నర్సన్న బీమా పథకం కార్మికులు, కర్షకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ ,అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, బి జహంగీర్,డి రాఘవేంద్ర, దశరథ, పి మహేష్, పి శ్రీనివాస్, కె రాజు, ఎ సందీప్ ఎన్ గంగేష్, పి రాములు, సుభాష్, మాక్సద్, నరేందర్, సృజన్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం :పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అభివృద్ధి పథకాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, కిషన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి,నాగినేనిపల్లి ఎంపీటీసీ రాజేందర్రెడ్డి, గీత సెల్ జిల్లా అధ్యక్షులు తిరుమల కృష్ణ గౌడ్,దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వేముల నరేష్, మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు ముత్యాల హనుమంత్ రెడ్డి, ముక్కర్ల గణేష్, ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పాములపర్తి నరేష్ చారి, పాల్గొన్నారు.



ఆలేరుటౌన్..

రామన్నపేట సీఐగా ఎన్. వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-రామన్నపేట



ఎల్బీనగర్ సిసిఎస్ నుండి రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బదిలీపై వచ్చిన ఎన్. వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. రామన్నపేట సీఐగా పనిచేసిన మోతిరాం సీసీఎస్ మల్కాజ్ గిరి సిసిఎస్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల నాయకుల పాత్ర అత్యంత కీలకమైందని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

సీఐ వెంకటేశ్వర్లను సన్మానించిన వివిధ పార్టీల నాయకులు

నూతన సీఐ వెంకటేశ్వర్లు ను మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఆయన చాంబర్ లో కలుసుకొని స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లేల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సిఐటియు జిల్లా నాయకులు గొరిగే సోములు, నాయకులు బోయిని ఆనంద్, కల్లూరి నగేష్, గాదే నరేందర్, పిట్టల శ్రీనివాస్, కందుల హనుమంతు, గుండాల బిక్షం తదితరులు ఉన్నారు. పార్టీ నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, సాల్వేరు అశోక్, గోదాసు శ్రీమన్నారాయణ, తదితరులు ఉన్నారు.

ములకలపల్లి కెనాల్ వద్ద రోడ్డు ప్రమాదం

- ఒకరు మృతి

నవతెలంగాణ-తుర్కపల్లి



స్కూటీ అదుపుతప్పి కెనాల్ పడి వ్యక్తి మృతి చెందగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఎలుగల అరవిందు, బింగి శేషు లు స్కూటీపై భవనగిరికి వెళుతుండగా ములకలపల్లి రోడ్డు క్రాస్ వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన మూలమలుపు వద్ద కెనాల్ లో పడడంతో ఎలుగల అరవింద్ మరణించగా బింగి శేషు కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం శేషును భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్రూరల్

అక్రమ కేసులు ఎత్తేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పట్టణకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని నిరసన తెలుపుతూ కేసులకు గురైె ఇప్పటివరకు చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కాలేదన్నారు. ఇప్పటికైనా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించి మా పైన ఉన్న అక్రమ కేసులను ఎత్తేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ నాయకులు రత్నం శ్రీకాంత్,ఆవుల శివాజీ,మనోజ్,దాసరి ప్రకాష్,నత్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల బాలికల పాఠశాలలో వసతులు కల్పించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రం బంగారిగడ్డలో ఉన్న తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో 640 బాలికలు చదువుకుంటున్నారని మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎస్ఎంసి కమిటీ చైర్మెన్ చింతల సాయిలు శనివారం ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డికి వినతి పత్రం అందజేశారు.. ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని, ఉపాధ్యాయుల క్వార్టర్స్ నిర్మించాలని, గ్రౌండ్ నిర్మాణం పెంచాలనికోరారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే పనులు నిర్మాణం చేపడ్తామని హామీనిచ్చినట్టు తెలిపారు.

ఏఆర్ కానిస్టేబుల్కు ఉత్తమ కఠిన సేవ పతాకం

నవతెలంగాణ-అడ్డగూడూరు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ADGP చేతుల మీదుగా ఏఆర్కానిస్టేబుల్ తుప్పతి మత్సగిరి ఉత్తమ కఠిన సేవా పతాకం అవార్డుకు ఎంపికయ్యారు. మండల కేంద్రానికి చెందిన తుప్పతి మత్సగిరి 2013లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో AR కానిస్టేబుల్గా ఎంపిక అయ్యాడు. అదే సంవత్సరంలో దేశంలో అత్యున్నత విభాగం అయినా పోలీస్ డిపార్ట్ మెంట్ లో గ్రే హౌండ్స్ కి ఎంపిక అయ్యాడు.అక్కడా 4 నెలల కఠోరా శిక్షన పూర్తి చేసుకున్నాడు. అప్పటి నుండి దాదాపుగా 10సంవత్సరాలుగా తన సేవలను అందించినందుకు గాను 2023 సంవత్సరంలో కఠిన సేవా పతాకానికి ఎంపిక అయ్యారు. తమ కొడుకు ఈ పతాకానికి ఎంపిక అయినందుకు తల్లి తండ్రులు , స్నేహితులు సంతోషం వ్యక్తం చేసారు.

గౌస్ నగర్లో నేచురోపతి వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలో సుఖదా క్లినిక్ ఆధ్వర్యంలో నంగునూరి సత్యనారాయణ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుఖద క్లినిక్ డాక్టర్ సబితా మాట్లాడుతూ శరీరానికి తాను తానుగా బాగు చేసుకునే శక్తి ఉంటుందని, ఆక్యు ఫంక్షర్ చికిత్స శరీరంలోని శక్తి మార్గాలను ప్రేరేపిస్తుందని తెలిపారు. షుగర్, బీపీ, థైరాయిడ్, అధిక బరువు, చర్మవ్యాధులు, మోకాళ్ల నొప్పులు నడుము భుజాలు వెన్నుపూసకు సంబంధించి రోగులకు చికిత్స చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌస్ నగర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేష్ యాదవ్,ఈర్ల రఘుపతి, పాశం కృష్ణారెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, రిక్కీ కిష్టయ్య, కొంతము అంజి రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జనవరి 28. 2024 | www.navatelangana.com

ఎంపీడీవోకు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు పొందిన గుండెబోని యాదగిరి గౌడ్‌ను శనివారం మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది అభినందన తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు ప్రదీప్ కుమార్ ఏపీ ఓ యాదయ్య ఈసీ రాంబాబు, టైపిస్టు విజయ జూనియర్ అసిస్టెంట్ కొత్త విజయ భాస్కర్ రెడ్డి, సిబ్బంది గౌతమ్, యాదమ్మ, పంచాయతీ కార్యదర్శులు రమేష్, శ్రావణి, మమత, వినోద, ఆంజనేయులు , రమేష్ పాల్గొన్నారు.

డాక్టర్ కూరెళ్ల విఠలాచారికి పద్మశ్రీ ప్రకటించడం పట్ల హర్షం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సహజ కవి అభినవపోతన వెల్లంకి వేమనగా పేరు పొందిన డాక్టర్. కూరెళ్ల విఠలాచార్య సాహిత్య రంగంలో గ్రంథాలయోద్యమంలో వారు చేసిన కృషికి కేంద్రప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయ మని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వ్యవస్థాపకులు పెందోట సోము అన్నారు. శనివారం డాక్టర్ కూరెళ్ళ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల తెలంగాణ సాహిత్య లోకానికి గర్వించదగినదిగా భావిస్తూ కేంద్ర ప్రభుత్వం నకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు హర్షం ప్రకటించిన వారిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు, కూరేళ్ల నర్మదా పంచాగ రచయిత బేథోజు సత్యనారాయణ సిద్ధాంతి నాగార్జున సత్యనారాయణ, కోట శ్రీనివాస్, శశిధర్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ ప్రాజెక్టులు పూర్తికాకముందే కూలిపోతున్నాయి

- రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్





కేసిఆర్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు నిర్మాణం కాకముందే కూలిపోతున్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం నల్గొండ మండలంలోని ముషంపల్లిలో రూ. 99.80 కోట్ల నిధులతో నల్గొండ, ముషంపల్లి, ధర్మాపురం,కన్నెకల్, తిప్పర్తి రోడ్డు వెడల్పు,పటిష్ట పరచు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.. ముషంపల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నాణ్యతకన్నా కమీషన్లపైనే దృష్టిపెట్టిందని అందువల్లే ఒక్క ప్రాజెక్టు కూడా నాణ్యంగా లేదని.. ప్రజాధనాన్ని వృధా చేసిన ఆ పార్టీ నాయకులు ఇవ్వాల మాకు నీతులు చెప్పడం ఏమిటని ఆయన మండిపడ్డారు. సాగర్‌లో నీరు లేకపోవడం,శ్రీశైలం సొరంగ మార్గం ద్వారానే నీటి కోసం రాజశేఖర్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1500 కోట్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టినట్లు,పనులు అసంపూర్తిగా ఉన్నయాని, మూడు సంవత్సరంల్లో సొరంగ మార్గం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. ఏ.యం.ఆర్.పి.ద్వారా త్రాగు నీరు రెండు రోజులు అవుతుందని, మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు 510 కోట్ల రూ.లతో,310 కోట్ల రూ.లతో డిస్ట్రిబ్యూటరీ ల పనులు నెలలోపు టెండర్ పిలిచి పనులు మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలో ఇప్పటికీ కనీసం స్వచ్ఛమైన తాగునీరు అందించని ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుమీద వేలకోట్లు దోపిడి చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముషంపల్లి పాఠశాల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రికి.. పాఠశాలలో పిల్లలకు, టీచర్లకు త్రాగునీటి గురించి స్థానికులు విన్నవించగా.. తక్షణమే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా కిన్లీ కంపెనీ వారితో సమన్వయం చేసుకొని హైకెపాసిటీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.అదే విధంగా రెండు అదనపు క్లాస్ రూం లు,5 లక్షల రూ లతో అంగన్ వాడి భవనం నిర్మాణం మంజూరు కు మంత్రి ప్రకటించారు.వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.గ్రామం లో మిగిలిన సీసీరోడ్లకు 20 లక్షలు మంజూరు చేశారు. సైడ్‌డ్రైన్‌తో పాటు ఎస్‌సి.కాలనీ,బిసి.కాలనీ లో సీసీ రోడ్లు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు.అంతకు ముందు.. నల్గొండ పట్టణం పానగల్ లో ఒక కోటి 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన బాలసదనం, 50 లక్షల వ్యయం తో నిర్మించనున్న వయో వృద్ధుల వసతి గృహం కు,మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, న్యాక్ డైరెక్టర్ జనరల్ బిక్షపతి,డైరెక్టర్ రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు కుటుంబానికి ఆసరాగా నిలవాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ కలెక్టరేట్ : జిల్లా కేంద్రం లో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణం లో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం ను రాష్ట్ర రహదారులు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ పేద మహిళలు కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకొని కుటుంబం కు ఆసరాగా నిలవాలని అన్నారు.కుట్టు మిషన్ నేర్చుకున్న మహిళలకు కోమటి రెడ్డి ప్రతీక్ పౌండే షన్ ద్వారా కుట్టు మిషన్ అంద చేస్తానని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు.

జిల్లా కలెక్టర్ హది చందన దాసరి మాట్లాడుతూ 30 రోజుల పాటు 60 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా నిర్వహించ నున్నట్లు తెలిపారు.కుట్టు శిక్షణా పొందిన మహిళలకు ప్రభుత్వం శాఖల ద్వారా పనులు కల్పించ నున్నట్లు తెలిపారు.నిరుద్యోగ యువతకు నైపుణ్య అభివృద్ధి,శిక్షణా కార్యక్రమాలు 20 రకాలు గా గుర్తించి శిక్షణా అంద చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ అబ్బ గొని రమేష్,మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి,మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణ వేణి,మైనార్టీ నాయకులు షేక్ జహంగీర్ బాబా,ఎండి. సర్వర్, బషీ రుద్దీన్,ఎండి.ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్ నుండి గోదావరి నీళ్లు తెస్తా

- గోదావరి నీళ్లతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామల చేస్తా
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



శివన్నగూడెం రిజర్వాయర్ కు బస్వాపూర్ నుండి గోదావరి నీళ్లు తెచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కోతులాపురం, చిమిర్యాల,చిల్లాపురం,కొర్ర తండా గ్రామాలలో రూ.20 లక్షల చొప్పున నిర్మించిన నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలను ఆయన ప్రారంభించారు.ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు.ఈ ప్రాంతంలో సాగునీటి సమస్య తీర్చడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. డిండి ఎత్తిపోతల పథకం లో భాగంగా నిర్మించిన శివన్నగూడెం రిజర్వాయర్ కు కృష్ణానది నుండి నీళ్లు వచ్చే అవకాశం ఉందన్నారు.కృష్ణ నదిలో నీరు లేని పక్షంలో బస్వాపూర్ రిజర్వాయర్ నుండి నేరుగా రాచకొండ ప్రాంతంలో ఒక రిజర్వాయర్ ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి శివన్నగూడెం వరకు గోదావరి నీళ్లు తరలించే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుప్త ఉమాదేవి, జడ్పిటిసి వీరమల్ల భానుమతి,సర్పంచులు పొట్ట సత్తయ్య దోనూరు జైపాల్ రెడ్డి,ఎంపీటీసీలు బచ్చునగన గాలయ్య, దోనూరి శ్రావణి, మాజీ ఎంపీపీ బుజ్జి,ఎంపీడీవో రాములు, పలు శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఏపూరి సతీష్ మందుగల బాలకృష్ణ, ప్రముఖ రెడ్డి ప్రేమ్చందర్ రెడ్డి,ఎండి అక్బర్ అలీ పాల్గొన్నారు.

ఢిల్లీలో ప్రతిభచాటిన సతీష్ డప్పు కళాబృందం

నవతెలంగాణ-గరిడేపల్లి



ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో శుక్రవారం సూర్యాపేట జిల్లా మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ డప్పు కళా బృందం మహిళా డప్పు కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను చాటుకున్నారు.తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,, మామిడి హరికృష్ణ సహకారంతో. సంగీత నాటక అకాడమీ అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందెభాస్కర్ సౌజన్యంతో ఢిల్లీ పరేడ్ లో డప్పు ప్రదర్శన చేయడం సంతోషకారమన్నారు.నారిశక్తిలో మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి దేశ రాజధాని ఢిల్లీలో డప్పు కొట్టడం ఆనందంగా ఉందని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.ఢిల్లీపరేడ్‌లో డప్పు కళాకారులూ అప్పన్నపేట గ్రామానికి చెందిన కల్పన, నాగమణి, సంధ్య, అనురాధ,భువనేశ్వరి, రోష్ణవి, పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మార్త, అనిత, కల్మల్చెరువు గ్రామానికి చెందిన లావణ్య ధనమ్మ, పొనుగోడు గ్రామానికి చెందిన రజిత, నవ్య నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన సంధ్య మహిళా డప్పు కళాకారులు పాల్గొన్నారు.

75ఏండ్లుపూర్తిచేసుకున్న ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు

- పూర్వవిద్యార్థుల సహకారంతో వజ్రోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని పొనుగోడు గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఏర్పడి 75వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఆదివారం వజ్రోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు.దేశంలో ఎక్కడలేని విధంగా పొనుగోడు గ్రామానికి దక్కిన అరుదైన అవకాశాన్ని పూర్వవిద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. పొనుగోడు గ్రామంలో 1948వ సంవత్సరంలో ఉర్దు మీడియంతో ప్రారంభమైన పాఠశాల 1952లో తెలుగు మీడియంగా రూపుదిద్దుకుంది. అనంతరం ఈపాఠశాలలో విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థులు ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దబడ్డారు.ఈపాఠశాలలో చదువుకున్న 1100 మంది విద్యార్థులు ప్రభుత్వఉద్యోగాలు సాధించారు. పాఠశాలలో చదివిన విద్యార్థులు జడ్జిలు, డాక్టర్లు, సాఫ్ట్వేర్లు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లుగా వివిధ ప్రదేశాల్లో పనిచేస్తున్నారు. వీరితో పాటు 55మంది సాఫ్ట్‌వేర్లు ఇతర దేశాలలో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు.

పేదలకు పట్టా హక్కులు కల్పించాలి

నవతెలంగాణ-మునగాల



పేదల స్వాధీనంలోఉండి గుడిసెలు వేసుకున్న భూములకు ప్రభుత్వం పట్టా హక్కులు కల్పించి వెంటనే ఇళ్లు నిర్మించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. శనివారం మునగాల ఎస్సీకాలనీ పేదలతో మాట్లాడారు. పేదల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29న తహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు అసైన్మెంట్ చట్ట ప్రకారం ప్రభుత్వ భూములు పేదల స్వాధీనంలో ఉంటే ప్రభుత్వం వెంటనే పట్టా హక్కులు కల్పించాలని చట్టంలో ఉందని గుర్తుచేశారు.జిల్లావ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూములు భూస్వాములు పెట్టుబడిదారులు, రియల్‌ఎస్టేట్ బ్రోకర్లు అక్రమంగా ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని విమర్శించారు.పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, సంఘ నాయకులు కిన్నెర వెంకన్న,గ డ్డం వెంకన్న పాల్గొన్నారు.

గాంధీజీ పాఠశాలలో.. స్వపరిపాలన



నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా బాధ్యతలను అద్వితీయంగా నిర్వహించారు. ముఖ్యంగా నాంపల్లి పట్టణంలో కాన్వాయ్‌తో ముఖ్యమంత్రి పర్యటించి తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు. వేడుకలకు ర్యాలీగా వెళ్లిన విధానం చూసి పట్టణంలో ప్రజలు అవాక్కయ్యారు. నాంపల్లి చౌరస్తానందు సీఎం మణికంఠ మాట్లాడిన తీరు పలువుర్ని ఆలోచింపజేసింది. ఈ దృశ్యాలను చూసిన ప్రజలు పాఠశాల యాజమాన్యంతో పాటుగా, ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు.ముఖ్యమంత్రిగా బి.మణికంఠ, డిప్యూటీ సీఎంగా బి. అజయ్, విద్యాశాఖా మంత్రిగా ఎ.అక్షిత, కలెక్టర్‌గా హిందూ, డీఈఓగా వి.నవ్య, సీఐగా స్వామి, ఎస్సైగా శివ, కరస్పాండెంట్‌గా ఎన్.మనోజ్, ప్రిన్సిపాల్‌గా ఎన్.భరత్‌లు తమ పాత్రలను పోషించారు.అనంతరం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న విద్యార్థులంతా మాట్లాడుతూ తమ అనుభవాలను, భవిష్యత్ లక్ష్యాలను వివరించారు.తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మెన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్స్ కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్నలు, ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గీత విద్యాలయంలో ...స్వపరిపాలన



చండూర్ : స్థానిక గీతా విద్యాలయంలో శనివారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి సహచర విద్యార్థులకు పాఠాలు బోధించిన విషయం ఉపాధ్యాయులను ఆశ్చర్యపరిచినది. నేటి బాలలే రేపటి పౌరులని అనే సూక్తిని నిజం చేసేలా విద్యార్థులకు గొప్పవైన అనుభ పాఠాలను ఒక్కరోజు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కారింగు రామ్ శశి, నల్ల గంటి గణేష్, ఉప ముఖ్యమంత్రిగా ఆర్ సాత్విక్ కుమార్, ఎమ్మెల్యేలుగా ఎం మల్లికార్జున్ సిహెచ్ గౌతం, ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా నల్గొండ వైష్ణవి, డిఈఓ గా పి శ్రావణి కలెక్టర్ గా ఎస్. పూజ, జాయింట్ కలెక్టర్ గా బి. పూజిత , సీఐ గా ఈడుకోజు రాఘవేంద్ర చారి, ఎస్సైగా కల్లెట్ల యశ్వంత్ అధికారులు, అనధికారులుగా వివిధ శాఖలకు సంబంధించిన విధులను నిర్వర్తించారు. పాఠశాల ప్రిన్సిపల్ గా పి ప్రసన్న, కరస్పాండెంట్‌గా కే మనస్విత, డైరెక్టర్ ఆఫ్ గీత విద్యాలయం పి. సంగీత వారి వారి విధులను నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయులు పోలోజు నరసింహ చారి మాట్లాడుతూ. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి దేశ భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు సమాజ భవిష్యత్తు మొత్తం యువత మీద ఆధారపడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యవర్గానికి సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామపంచాయతీ కార్యవర్గ సమావేశం శనివారం సర్పంచ్ జనగాం రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు .గ్రామపంచాయతీ సిబ్బంది సేవలను కొనియాడారు అనంతరం వార్డు సభ్యులను, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పానుగుల అంజయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి కర్నాటి మల్లారెడ్డి పలువురు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు మండల, గ్రామ పద్మశాలీ కమిటీల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలో పద్మశాలి సంఘం నాయకులు నియోజకవర్గంఅధ్యక్షుడు గుర్రం మార్కండేయ అధ్యక్షతన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మండల, గ్రామ కమిటీలు, ఆలయ కమిటీని ఎన్నుకున్నారు.మేళ్లచెరువు భక్త మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులుగా సామినేని రంగారావు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మెట్టకోల సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా మామిడి కొండలు, ఉపాధ్యక్షులుగా మామిడి గణేష్,అవ్వారి రాజు, దామర్లకోటేశ్వరరావు ,గుంటి ప్రసాద్, అనుముల ఫణీంద్ర,కోశాధికారిగా జల్లనారాయణ, సహాయకార్యదర్శిగా ఎలమంద పిల్లలమర్రి, శ్రీనివాసరావు, నక్క వీరస్వామి,మామిడి పెద్దవీరబాబు, కార్యవర్గసభ్యులుగా చెరుకూరి శివ, దామెర్ల ఆంజనేయులు,జి.నరేష్, మధు, తుమ్మ గురుపాదం, తుమ్మ శంకరయ్య, మామిడి వెంకటప్పయ్యను ఎన్నుకున్నారు.అదేవిధంగా మండల కమిటీ గౌరవఅధ్యక్షులుగా జల్ల సాములయ్య,ఎలగందుల మధు ,అధ్యక్షులుగా మిట్టకోల సాయికుమార్, ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి శ్రీనివాసరావు, ఆనంద్ వీరబాబు, చిలుకూరి శివ, మామిడి నరేష్ ,ప్రధాన కార్యదర్శిగా అయ్యారు, సహాయకార్యదర్శిగా బింగికొండయ్య, గద్దె నరేష్, దామెర్లఅంజి,సీ.హెచ్.ఎలమంద,నక్క ప్రకాష్ ,కోశాధికారిగా మామిడివీరబాబు, గౌరవ సలహాదారులుగా తుమ్మ జల్లయ్య, చిట్టిపోలుసత్యం, మావిడి వెంకటప్పయ్య, రమణయ్య ఎన్నికయ్యారు.అదేవిధంగా గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులుగా సంగెపు రామకృష్ణ, అధ్యక్షులుగా గంజి మంగారావు, ఉపాధ్యక్షులుగా దామెర్ల శివ ,ప్రధాన కార్యదర్శిగా తుమ్మ గురుపాదం, సహాయ కార్యదర్శిగా కొండా ఈశ్వర్, గోలి నరసింహారావు, కోశాధికారిగా గుంటి రామకృష్ణ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మోసం నర్సింహ, చిన్నం వీరమల్లు,గోలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక నవతెలంగాణ



నవతెలంగాణ-చింతపల్లి

ప్రజా గొంతుక నవతెలంగాణ అని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య గ్రామీణ సుత్రుత సంఘం జిల్లా ఈసీ సభ్యులు ఎండి ఖలీల్ అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు శ్రీలక్ష్మీ వెజిటేబుల్ మార్కెట్‌లో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచేది నవతెలంగాణ అని వారన్నారు. ప్రజా పోరాటంలో ముందుండి ప్రశ్నించే ప్రజా గొంతుక అన్నారు. ప్రజా సమస్యలపై ముందుండి పోరాటం చేసే ఏకైక దినపత్రిక, ప్రతినిత్యం ప్రజా సమస్యకై పోరాడుతున్న దినపత్రిక వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బుర్రి యాదయ్యగౌడ్,ముధం శేఖర్‌గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కురుమేటి వెంకటరమణ, గోరటి సాలయ్య, శివ, వికలాంగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు, నవతెలంగాణ విలేకరి జెల్లా నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు

కవి, రచయిత భూతం ముత్యాలు సతీమణి మృతి

నవతెలంగాణ-నాంపల్లి

మునుగోడు మండలం, గంగోరిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ కార్యకర్త, రచయిత, ప్రముఖ కవి భూతం ముత్యాలు సతీమణి విమల బ్రెయిన్ స్ట్రోక్‌తో శుక్రవారం మృతి చెందారు. ముత్యాలు స్వగ్రామమైన నాంపల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో శనివారం విమల అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోరె యాదయ్య, టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి గేర నరసింహ, పీఆర్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్‌గౌడ్ పాల్గొని పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారితో పాటుగా ఉపాధ్యాయులు శ్యాంకుమార్, నరసింహ, చిలివేరు నారాయణ, జంపాల అనిల్ కుమార్, మాదగోని వెంకటేశ్వర్లు, మిర్యాల మురళి, కల్లూరి స్వామి, పట్టేటి సైదులు, గడ్డం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన వసతి గృహంలో ఏటీ డబ్ల్యూఓ తనిఖీ

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహాలను జిల్లా ఏటీడబ్ల్యూఓ. లక్షారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాల, చలకుర్తి గిరిజన బాలుర వసతి గృహం, గిరిజన బాలుర స్పెషల్ వసతి గృహం తనిఖీలు నిర్వహించారు.రికార్డులు, మెనూ, వంటగదులు, పరిశీలించారు.విద్యార్థుల మెనూ సక్రమంగా సమయానుకూలంగా అందిస్తున్నారా..?లేదా? అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.గతేడాది విద్యా సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణతాశాతాన్ని ప్రిన్సిపాల్ బాలాజీనాయక్‌ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ వేడివేడి పౌష్టికరమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు.ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు.అలాగే విద్యార్థుల టాయిలెట్, వంటగది బ్లాక్‌లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.పదో తరగతిలో అత్యధిక జీపీఏ సాధించేలా విద్యార్థులకు మంచిసలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



జిల్లాస్థాయి చెకుముకి పోటీల ఎంపిక కోసం శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పోటీ పడగా ప్రయివేట్ పాఠశాల విభాగంలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభకనబరిచారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ అధికారి చేరుపల్లి శ్రీనివాసులు విద్యార్థులను ఎంపిక చేసి చెకుముకి ప్రతిభ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు నల్లనర్సింహ, సైన్స్ ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్,ఎస్.శ్రీనయ్య ,కలమ్మ, జనార్దన్‌రెడ్డి, సైదానాయక్,జగదీష్,చంద్రయ్య,నీరజ, ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పిల్లల మనోవికాసానికి కథలు దోహదం

నవతెలంగాణ- నల్గొండ టౌన్

పిల్లల మనోవికాసానికి, సమగ్ర అభివృద్ధికి కథలు ఎంతగానో దోహదం చేస్తాయని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ప్రముఖ రచయితం కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రచించిన బహుమతి బాలల కథల సంపుటిని ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు. డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి మాట్లాడుతూ విరివిగా రచయితలు బాల సాహిత్యం రాయవలసిన అవసరముందన్నారు. బుచ్చిరెడ్డి కథల్లో నైతిక విలువలు నేటి తరానికి తక్షణ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు మునాస్ వెంకట్, మేరెడ్డి యాదగిరిరెడ్డి, అంబటి వెంకన్న డాక్టర్ లేఖనంద స్వామి, బైరెడ్డి కృష్ణారెడ్డి, శీలం భద్రయ్య, మాదగోని శంకరయ్య పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య డాక్టర్ మేకల ఉమారెడ్డి డాక్టర్ హసేనతదితరులుపాల్గొన్నారు.

ఈఎస్ఐ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఉపాధక్షురాలిగా చంద్రకళ

నవతెలంగాణ - భువనగిరి

ఉమ్మడి నల్గొండ జిల్లా ఈఎస్ఐ డిపార్ట్మెంట్ నాన్ గెజిటెడ్ అధికారుల నూతన కమిటీని శనివారం తెలంగాణ నాన్ గెజిటెడ్ భవనం లో నల్లగొండ టీఎన్‌జీవో అధ్యక్షులు ఎం.శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎం.చంద్రకళ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మహమ్మద్ సాజిద్ హైదర్, కార్యదర్శిగా మర్రి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా డి విష్ణువర్ధన్, టి సుమతి, కోశాధికారి సి హెచ్ బాలనర్సింహ, సహాయ కార్యదర్శులుగా వి ప్రియాంక, స్వరూపరాణి కార్యవర్గ సభ్యులుగా పి. రమేష్ రెడ్డి, ఎ. నాగరాణి, యమ్. చిన్న మల్లయ్య, జి.యాదగిరిలను ఎన్నుకోబడ్డారు.ఈ కార్యక్రమం లో నల్గొండ కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి జయరావు, రాష్ట కార్యవర్గ సభ్యులు మురళి పాల్గొన్నారు.

.ఆలయాలను సందర్శించిన హైకోర్టు జడ్జి

నవతెలంగాణ-అర్వపల్లి



శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి తెలంగాణ హైకోర్టు జడ్జి పల్లా కార్తీక్ శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో పూజారులు ఘనస్వాగతం పలికారు.ఆయన వెంట సూర్యాపేట జిల్లా జడ్జి రాజగోపాల్,నర్యాపేట జూనియర్ సివిల్ జడ్జి జై . ప్రశాంతి,జెడ్పీటీసీ అడ్వకేట్ దావుల వీరప్రసాద్‌యాదవ్ వారిని ఘనంగా సన్మానించారు.న్యాయమూర్తి రణధీర్,ఆర్ఐ జలంధర్,ఎస్ఐ అంజిరెడ్డి ఆలయ అర్చకులు ఉన్నారు. అదేవిధంగా తిమ్మాపురం గ్రామ శివారులో గల శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రం ద్వాదశ ఆదిత్య క్షేత్రాన్ని హైకోర్టు జడ్జి కార్తీక్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రాజగోపాల్, జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్షేత్ర వ్యవస్థాపకులు జనార్దన్‌రెడ్డి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి జ్ఞాపికలను సమర్పించారు.


దుబ్బతండాలో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-దామరచర్ల

మండలం లోని వీర్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బతండాలో శనివారం గోపాల మిత్ర పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ 43 గేదేలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.21 దూడలకు నట్టల నివారణ మందు తాగించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజిరెడ్డి ,ఉప సర్పంచ్ నాగు నాయక్ ,పశు వైద్యాధికారి సమినా ,సూపర్ వైజర్ శివారెడ్డి ,గోపాల మిత్రలు రాంబాబు ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్‌ను ఆ పాఠశాల ఉపాధ్యాయులు శనివారం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి ఎస్ఎంసి చైర్మెన్ చేసిన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుద్ధా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు బొప్పని యాదయ్య, వల్లాల రామ్మూర్తి, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూదిగామ స్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జనవరి 28. 2024 | www.navatelangana.com

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీటీఎఫ్ 2024 క్యాలెండర్ను వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధించి ఎస్సెస్సీ పరీక్ష ఫలితాలు అధిక మార్కులు సాధించే దిశగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా నాయకురాలు నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులు అక్కిరెడ్డి, ఈదయ్య, సుధాకర్ ,వెంకటయ్య, శ్రీపతిరావు, నల్ల నర్సింహ,నీరజ, సౌజన్య తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గంగుల స్వప్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండటంతో ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును మాజీ శాసనసభ్యులు నల్లమోతుభాస్కర్‌రావు శనివారం ఆ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, దామరచర్ల జెడ్పీటీసీ అంగోతులలిత, హతిరాంనాయక్, చింతపల్లి సర్పంచ్ బానావత్ లలిత సక్రు నాయక్, ప్రకాష్‌నాయక్, భిక్షంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, షైక్ ఫయాజ్, చెన్ను రామారెడ్డి, వెంకటరెడ్డి తదితరులున్నారు.



ప్రభుత్వ పాఠశాలలను పునర్వ్యవస్థీకరించాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి



గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గి పట్టణాలలో ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం నాంపల్లి మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం పాఠశాలలను కుదించి ప్రతి పాఠశాలలో 75 మందికి పైగా విద్యార్థులు ఉండే విధంగా, ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు ఐదు తరగతి గదులు ఉండే విధంగా ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కాలంలో తల్లిదండ్రులు తమ పిల్లలను మూడు సంవత్సరాల నిండిన వెంటనే పాఠశాలలకు పంపిస్తున్నారని తెలిఆపరు. ప్రభుత్వ పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ విద్య అందించకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పుతున్నారని అందువల్ల కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఫ్రీ ప్రైమరీ విద్యను అందించే విధంగా ప్రాథమిక పాఠశాలలో ఎల్కేజీ, యూకేజీ ప్రవేశపెట్టి రెండు తరగతి గదులను ఏర్పాటు చేసి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్, అటెండర్లను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పాఠశాలల నిర్వహణ ఖర్చులను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేయాలని కోరారు. ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేసి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నియామకాలు జరగలేదన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులకు అత్యల్ప వేతనాలు ఇస్తున్నారని బేసిక్ వేతనం ఇవ్వడం లేదని వారికి, సమగ్ర శిక్షణ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పేస్కేల్ ఇవ్వాలని కోరారు. రెసిడెన్షియల్, మోడల్ స్కూల్స్, కేజీబీవీలలోని ఇంటర్ తరగతులలో పూర్తిస్థాయిలో విద్యార్థులు చేరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, జిల్లా ప్రచురణ కమిటీ చైర్మెన్ పి.శ్యాంకుమార్, మునుగోడు మండల అధ్యక్షులు పెరిక నర్సింహ, నాంపల్లి మండల అధ్యక్షులు చిలువేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య పాల్గొన్నారు.

ఆడపిల్లలు జీవించడం వాళ్ళ హక్కు

- ఐఎంఏ నీలగిరి అధ్యక్షురాలు

డాక్టర్ అనితారాణి

నవతెలంగాణ-నల్గొండటౌన్



ఆడపిల్లలు జీవించటం వాళ్ళ హక్కు, దయచేసి గర్భంలోనే తృంచి వేయకండి, ఆడపిల్లలను బ్రతకనిద్దాం,వారి యొక్క ఔన్నత్యాన్ని కాపాడుదామని నీలగిరి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి అన్నారు. జాతీయ బాలికల రక్షణ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో స్త్రీలకు సంబంధించిన హాస్పిటల్ లో బీద పసికందులకు 100 కు పైగా బేబీ బ్లాంకెట్స్ అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్ కోశాధికారి డాక్టర్ ప్రవీణ్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పుల్లారావు, డాక్టర్ వసంతకుమారి, డాక్టర్ రాజేశ్వరి,డాక్టర్ విశ్వ జ్యోతి, డాక్టర్ గౌరీ శ్రీ,డాక్టర్ త్రివేణి, డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్, డాక్టర్ కోబ్రా రెడ్డి, సింధూర, డాక్టర్ సంపద, డాక్టర్ ప్రణతి, లీలావతి, డాక్టర్ పద్మ, డాక్టర్ ఝాన్సీ పాల్గొన్నారు.

ఆదే సత్యనారాయణకు కాంపిటెన్సీ నావిగేటర్ అవార్డ్

నవతెలంగాణ-హాలియా



అనుముల మండలం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆదె సత్యనారాయణ విద్యారంగంలో అందిస్తున్న విశేష కృషికిగాను కాంపిటెన్సీ నావిగేటర్ అవార్డును ప్రకటించారు. పలు దేశాల నుంచి వచ్చిన 150కి పైగా అప్లికేషన్లను పరిశీలించిన అనంతరం వీరిని స్పెషల్ జ్యూరీ అవార్డు విభాగంలో ఎంపిక చేయడం విశేషం. రెండు దశాబ్దాలుగా వీరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూనే ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీ పరీక్షలకు, ఉద్యోగ నియామక పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు తోడ్పాటు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, ఎస్సై, కానిస్టేబుల్, ఉపాధ్యాయ నియామక పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థుల కోసం టిశాట్ ఛానల్ ద్వారా రూపొందిన ప్రత్యేక వీడియో క్లాసులలు లెక్చర్స్ విద్యార్థుల ఆదరణ పొందాయి. అంతేకాక ఇరువు రాష్ట్రాలలోని తెలుగు అకాడమీల సారధ్యంలో పలు ప్రామాణిక పుస్తకాలను జనరల్ సైన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలలో భాగంగా విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. దశాబ్దకాలం పాటు ఉపాధ్యాయులకు రాష్ట్ర విద్యాశాఖ, ఎస్‌సీఈఆర్టీల ఆధ్వర్యంలో రూపొందిన పలు వృత్యంతర శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేస్తూ వారి బోధన సామర్థ్యాలను పెంపొందించడంలో కృషి చేశారు. జనవరి 26, 27వ తేదీలలో ఆన్‌లైన్ మాధ్యమంగా జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో వీరికి ఈ అవార్డును సిద్వి ఫౌండేషన్ (వైజాగ్), డివైన్ మదర్ కాలేజీ (పుదుచ్చేరి), ఇమ్మోర్టల్ పబ్లికేషన్స్ (ఆంధ్రప్రదేశ్) సంస్థల ఆధ్వర్యంలో మన దేశం నుంచే కాక కెనడా, ఘనా, అమెరికా దేశాల నుంచి హాజరైన ప్రత్యేక ఆహ్వానితుల సమక్షంలో ఈ అవార్డును వీరికి అందజేశారు. విద్యారంగంలో ఈ సంస్థలు అనేక పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుండడమే గాక అంతర్జాతీయస్థాయిలో పరిశోధనాపత్రాలను సైతం ఆహ్వానించి బహుళ రంగాలలోని పరిశోధకులను ప్రోత్సహిస్తున్నారు.

మాతో పెట్టుకోవద్దు..నికార్సైన ఉద్యమ కారులం మేం...

- నేను వ్యక్తిగత ఆరోపణలకు దిగితే రోడ్ల మీద తిరగలేవు.
- రైతుబంధు అడిగితే... చెప్పు కొడతారా...?
- మంత్రి పదవి ఇచ్చింది అందుకేనా...
- మహాలక్ష్మి పథకం జుట్ల పంచాయితీ
- మంత్రి కోమటిరెడ్డి పై మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఫైర్

నవతెలంగాణ-నల్గొండటౌన్



మాతో పెట్టుకోవద్దు.. నీకారసైన ఉద్యమ కారులం మేం. నేను వ్యక్తిగత ఆరోపణలకు దిగితే రోడ్ల మీద తిరగలేవు...రైతుబంధు అడిగితే... చెప్పు కొడతారా...? మంత్రి పదవి ఇచ్చింది అందుకేనా...ఇంత అహకారపూరిత మాటలు ఎందుకు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధాన్యం, ఆహార ఉత్పతుల్లో కెసిఆర్ అగ్రగామిగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. రైతులకు డబ్బులు ఇవ్వలేనపుడు కాళ్ళు పట్టుకుని చెప్పుకోవాలన్నారు. బిఆరెస్ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం నిలబడుతదని, నల్లగొండ ప్రజల చైతన్యం ముందు మీ అహంకారం నిలబడదన్నారు. తెలంగాణను తన కుటుంబంగా భావించి కష్టపడ్డారని పాలకులకు ప్రజల పట్ల ప్రేమ ఉంటే ఏదైనా సాధ్యం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ 420 హామీలు మహాలక్ష్మి అమలు చేసి మహిళలకు జుట్ల పంచాయతీ పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు పదవుల కోసం బానిసలుగా మారారని ఆరోపించారు. ఎన్ని రోజులు అబద్ధం చెప్తారు...కేసులు చాలా చూసి చూసి వచ్చాము.. ఎవరి బయపడేది లేదని చెప్పారు. సాగర్ ఎడమ కాల్వ నీటిని తరలించుకుపోతుంటే పట్టించు కోలేదు..కృష్ణ జలాలను తరలించుకుపోతుంటే హారతులు పట్టిన ద్రోహులు మీరు అని మండిపడ్డారు. హామీలు నెరవేర్చడం చేత కాక కేసీఆర్ పై నెపం నెట్టుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేట బిఆరెస్ నుంచి గెలుపు మళ్ళీ మొదలయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తిరిగి విజయం కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అభివృద్ధిని ఓడిపోయించని ఇది కాంగ్రెస్‌కు నిజమైన గెలుపు కాదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఎప్పటికీ అమలు చేయలేదని ప్రజలను మాయ మాటలతో మోసం చేయడమే వారికి తెలుసని ఎద్దేవా చేశారు. కొద్ది రోజుల్లోనే ప్రజలు తిరగబడతారని ఆయన అన్నారు. మనం చేసిన అభివృద్ధి పనులను తామే చేశామని కాంగ్రెస్ నేతలు నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. లేనప్పుడు మరోలా ఉండనని ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని కార్యకర్తలకు భరోసా కల్పించారు. జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో BRSఅభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను కెసిఆర్ మనకు అందించారని అన్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ మనం ఓడిపోలేదని తెలంగాణను మరింత ఎక్కువగా అభివృద్ధి ఎలా చేయాలో ఆలోచించమని ప్రజలు విశ్రాంతి కల్పించారన్నారు. ఈ ఐదేళ్ళ ప్రజలతో మరింత ఎక్కువగా మమేకమై ప్రజలను చైతన్య పరుస్తామని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశం కాంగ్రెస్ ఏనాడూ కూడా నిలబెట్టుకోలేదని అది కాంగ్రెస్ నైజమని ఎద్దేవా చేశారు. జిల్లా పరిషత్ చైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జెడ్పీచైర్మెన్ వెలిమినేటి సందీప్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, రాష్ట్ర కార్యదర్శి చాడా కిషన్ రెడ్డి, కంచర్ల కృష్ణా రెడ్డి , మున్సిపల్ మాజీ చైర్మెన్ సైదిరెడ్డి , జిల్లా, మండల నాయకులు, మహిళా నాయకులు, మైనారిటీ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అంతు చూస్తాం

- నైతిక గెలుపు మాదే అన్న అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్లపై అవిశ్వాసం వీగి పోవడానికి కారణమైన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అంతు చూస్తామని అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు హెచ్చరించారు. శనివారం స్థానిక బాలాజీగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఒక్క కౌన్సిలర్ చేసిన మోసం వలన అవిశ్వాసం వీగిపోయినప్పటికీ నైతికంగా విజయం తమదేనని తెలిపారు. అభివృద్ధి ఆత్మ గౌరవం కోసమే అవిశ్వాస తీర్మానంపెట్టామని వివరించారు. 18 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లను వ్యతిరేకించడానికి కారణం కూడా అదేనన్నారు. తాము 31మంది కౌన్సిలర్లం కలసి ఎమ్మెల్యే అంతు చూస్తామని హెచ్చరించారు. కౌన్సిలర్ల 17 రోజుల శ్రమను మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి వృథా చేశారని భగ్గుమన్నారు. పెద్దఎత్తున బేరం మాట్లాడుకుని వెళ్లిన కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ చరిత్ర హీనుడిగా మిగులుతాడని ఆరోపించారు. నాలుగేండ్లుగా కౌన్సిలర్లకు గౌరవం లేదన్నారు. 15 మంది ఎస్సీ కౌన్సిలర్లు ఉన్నా అన్నపూర్ణకే చైర్‌పర్సన్ పదవి ఎందుకు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రలోభాలకు లొంగకుండా అవిశ్వాస తీర్మానం నెగ్గించుకుందామని ప్రయత్నం చేయగా తమ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ కొట్టారని వాపోయారు. మున్సిపాలిటీలో జరిగే ప్రతి అవినీతి పనిలో 31 మంది కౌన్సిలర్లము అడ్డు పడుతమని పేర్కొన్నారు. వార్డులలో అభివృద్ధి జరగలేదని తాము అవిశ్వాస తీర్మానం పెట్టామని వెల్లడించారు. అభివృద్ధి పనులు జరగడం లేదని, ఎలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే పనులు జరుగుతాయో అలాంటి వ్యక్తితోనే తాము క్యాంపునకు వెళ్లామని స్పష్టం చేశారు. ఒకే వ్యక్తితో తమ 31 మంది కౌన్సిలర్లకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కార్యకర్తలను బెదిరించడం, రాయబారాలు పంపడం చేసినా తాము లొంగలేదన్నారు. కేవలం డబ్బుతో ఏదైనా చేయవచ్చని జగదీశ్‌రెడ్డి ఒకే ఒక్క కౌన్సిలర్‌ను కొన్నాడని ఆరోపించారు. చైర్‌పర్సన్ ఎన్ని ఎత్తులు వేసినా తాము కలిసి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నాలుగేండ్లుగా మంత్రి నిధుల నుంచి ప్రతిపక్షాలకు ఒక్క రూపాయి కూడా రాలేదన్నారు. నైతికంగా గెలిచినా తాము మరో 10 నెలలు వారు చేసే కుట్రలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల దిలీప్‌రెడ్డి, బచ్చలకూరి శ్రీనివాస్ గౌరయ్య, ఎడ్ల గంగాభవాని, అనంతుల యాదగిరి, జ్యోతి కరుణాకర్, జహీర్, కక్కిరేణి శ్రీనివాస్, భైరు శైలేందర్, షఫీఉల్లా, ఎలిమినేటి అభినయ్, వెలుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ టీఎస్ డైరీ ఆవిష్కరించిన జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్

నవతెలంగాణ-హాలియా

అనుముల మండల పీఆర్‌టీయు టీఎస్ ఆధ్వర్యంలో ఈరోజు హాలియా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు చేతుల మీదుగా డైరీ మరియు కేలండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు వినూత్నమైన రీతిలో బోధన చేస్తూ ఉపాధ్యాయులు సేవలు అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అనుముల మండల ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా సైదులు, రావు గౌతమ్, మారం రవీందర్, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు మొక్క పరుశ్ రామ్ గౌడ్, పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి నరందాస్ దుర్గ ప్రసాద్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేదరి దేవేందర్, జిల్లా కార్యదర్శి కుంచం హరివర్ధన్,కవి శ్రీకళ రాంమూర్తి, జిల్లా నాయకులు కుందూరు కృష్ణా రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

కలుషిత భోజనం తిని విద్యార్థులకు అస్వస్థత

- పురుగుల బియ్యం తింటున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

నవతెలంగాణ-కోదాడరూరల్





కలుషిత భోజనం తిని విద్యార్థుల అస్వస్థతకు గురైన సంఘటన అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రతిరోజు విధంగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం కొంతమంది విద్యార్థులకు (వాంతులు) అస్వస్థత గురయ్యారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి విషయం ఆరాధిసి పిల్లలను ప్రైవేటు వైద్యుడు వద్దకు తరలించి చికిత్స అందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ విషయం ఆరా తీశారు. విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షణ లేకుండా పాఠశాలకు రాకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండడంతో ఈ దారుణం జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని పాఠశాలకు రాకుండా హాజరు రిజిస్టర్లో సంతకాలు పెట్టుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలోని బియ్యాన్ని పరిశీలిస్తే మొత్తం పురుగులు ఉన్నాయని ఇలాంటి బియ్యాన్ని విద్యార్థులకు ఎలా పెడతారని తల్లిదండ్రులు వాపోతున్నారు. భోజనం సరిగా ఉండడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు వాపోయారు .పాఠశాలను ఇంఛార్జి ఎంఈఓ సలీమ్ పరిశీలించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులు క్షేమంగా ఉన్నారు

ఎంఈఓ -సలీం షరీఫ్

విద్యార్థులు క్షేమంగా ఉన్నారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పాఠశాలలో వంకాయ కూర వండార ని జ్వరం వచ్చిన వారు తినడం వలన ఒకరిద్దరికి వాంతులయ్యాయి. వారిని చూసి మరి కొంతమందికి వాంతులు అయ్యాయి. మామూలుగా వంకాయ కూర పడకపోతే వాంతులవుతాయి. వండిన ఆహారం మంచిగానే ఉంది. పురుగులు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ఆ బియ్యాన్ని మార్పిస్తామని తెలిపారు.

'ఆకాంక్ష' స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-హాలియా



విద్యార్థులకు అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు ఆకాంక్ష పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్ తెలిపారు. శనివారం హాలియా పట్టణంలోని ఆకాంక్ష పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఒక్కరోజు పరిపాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజా ప్రతి నిధులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై అవగాహన పెంచుకొని చక్కని అభినయాన్ని ప్రదర్శించారన్నారు. గవర్నర్‌గా మోక్ష శ్రీ, ముఖ్యమంత్రిగా వై.సంజయ్, డిప్యూటీ సీఎంగా తిప్పన సాత్విక్ రెడ్డి,ఐటీ మంత్రిగా గౌరుగౌతం, ఎమ్మెల్యేగా ఫణీంద్ర, ఎమ్మెల్సీగా జె.గణేష్, కలెక్టర్‌గా పి.జగతి, జాయింట్ కలెక్టర్‌గాగీతారెడ్డి, డీఈవోగా లోకేష్‌రెడ్డి, ఎస్పీగా మేకల బ్రహ్మం, ప్రధానోపాధ్యాయులుగా కె.రిషితారెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ కరీం,నూకలసతీష్, గుండురాజు, ఆవుల చంద్రశేఖర్, నరేష్, కార్తీక్, మధు మురళి, మంజుల, రజియా పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

- ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం సైదాపురం శనివారం, దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. యాదగిరిగుట్ట క్లస్టర్ రైతు వేదిక, కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు కొమురయ్య పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని రాబోయే తరాలు ముందుకు నడవాలని, ఆ రోజుల్లో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడినటువంటి తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. మహనీయుల స్ఫూర్తితో ముందు తరాలకు ఒక పోరాటపటిమ, రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని, మహనీయుల చరిత్ర అందరూ తెలుసుకోవాలన్నారు. గ్రామ గ్రామాన దొడ్డు కొమురయ్య, చాకలి ఐలమ్మ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ల విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆలేరు ప్రజలు అది పెద్ద మెజారిటీతో గెలిపించి, ఆశీర్వదించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు. నాకు వచ్చే ప్రతి నెల పారతుషకాన్ని పేద ప్రజల కోసం, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఖర్చు పెడతానని అన్నారు. మొదటి నెల జీతం ఆలేరులోనే ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు పరీక్ష ప్యాడ్స్ అందజేశానన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం రైతువేదికలో మీటింగ్ పెట్టుకుని ఏ పంటలు వేస్తే అధిక దిగుబడినిస్తాయో అధికారులతో చర్చించి, నూతన వంగడాలను, ఆధునిక పద్ధతులు నేర్చుకొని అధిక దిగుబడిని పొంది రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుధ హేమెందర్ గౌడ్, సైదాపూరం సర్పంచ్ బీర్ల శంకర్, కో ఆప్షన్ మెంబర్ ఎండి యాకుబ్, కళ్లెం జహంగీర్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, యాదగిరిగుట్ట ఏ డి ఏ డి. పద్మావతి, ఏ ఓ రాజేష్ కుమార్, ఉపసర్పంచ్ సురేఖ వెంకట్ రెడ్డి, సీస కృష్ణ గౌడ్, భరత్ గౌడ్, వెంకట్ రెడ్డి, శిఖ ఉపేందర్ గౌడ్, గుండ శంకరయ్య, ఎ ఈ ఓ వెంకట్ రావు, వార్డ్ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



టెన్షన్ టెన్షన్..

- ఎంపీడీవోల ఎన్నికల బదిలీలు
- జిల్లాలో 27 మంది మారే అవకాశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కేంద్ర ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌తో సమన్వయంగా పనిచేస్తూ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మూడేండ్లు పైబడి విధులు నిర్వర్తిస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారులను బదిలీలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ బదిలీల ప్రక్రియ ఒకటి రెండు రోజుల్లో అమలు అయ్యే అవకాశం ఉందని దీంతో నల్లగొండ జిల్లాలో 31 మండలాలకుగాను 27 మంది ఎంపీడీవోలు బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఎంపీడిఓల బదిలీలు మల్టీ జోన్ విధానంతో నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బదిలీల ప్రక్రియ మొదట్లో లేకపోయినప్పటికీ. కేవలం సూర్యాపేట జిల్లాలో 17 మంది ఎంపీడీవోల బదిలీలు చేపట్టేందుకు రంగం సిద్ధం చేశారు. దీంతో నల్లగొండ యాదాద్రి జిల్లాలో సైతం ఎండిఓ ల బదిలీలు చేపట్టాలని రాష్ట్రస్థాయి అధికారులు నిర్ణయించారు..

ఎంపీడీవో ల ఎన్నికల బదిలీ లు

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి . భువనగిరి పార్లమెంట్ స్థానం యాదాద్రి జిల్లాతో పాటు నల్లగొండ జిల్లా సగానికంటే ఎక్కువ భాగం ఇందులో ఉంది అదేవిధంగా నల్లగొండ పార్లమెంట్ స్థానం నల్లగొండ జిల్లాతో పాటు సూర్యాపేట జిల్లా గ్రామాలు సైతం నల్లగొండ పార్లమెంటు పరిధిలోకి వస్తున్నాయి. ఎంపీడీవోలకు ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహించాల్సి ఉండగా తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్నికల బదిలీలు చేపడుతున్నట్లు ఉన్నత స్థాయి అధికారుల సమాచారం.

ఎంపీడీఓల టెన్షన్....

మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఇప్పటివరకు రాష్ట్రస్థాయి ఎన్నికలు జరిగినప్పటికీ ఎలాంటి బదిలీలు జరగకపోవడంతో పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రస్థాయిలో సాధారణ బదిలీలను చేపట్టాలని ఎంపీడీవోల రాష్ట్ర సంఘం అధికారుల కు కోరినట్లు తెలిసింది. రాష్ట్రస్థాయిలో మంత్రులను సైతం ఆశ్రయించినట్లు తెలుస్తుంది. అయినప్పటికీ ఎన్నికల బదిలీలు జరగాల్సిందేనని రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు మంత్రులకు సమాధానం చెప్పినట్లు తెలిసింది. దీంతో ఎవరికి ఎక్కడికి బదిలీ చేస్తారో ఏ జిల్లాకు బదిలీ అవుతాము ఏ మండలంలో చేయాల్సి వస్తుందోనని ఎంపీడీవోలు టెన్షన్ టెన్షన్ పడుతున్నారు. ఇప్పటికే బదిలీల కోసం మానసికంగా సిద్ధంగా ఉండాలని ఉన్నత స్థాయి అధికారుల నుంచి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది.

బాలల భవితకు దారి దీపం భరత పౌరశతకం

నవతెలంగాణ-నల్గొండటౌన్

విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడానికి, మంచి అలవాట్లను నేర్పడానికి, పర్యావరణ స్పృహను దేశభక్తిని పెంపొందించడానికి భరత పౌర శతకం ఎంతో ఉపయుక్తంగా ఉందని నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన కవి గోశిక నరసయ్య రచించిన భరత పౌర శతకం ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ శతకాలు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయన్నారు. ప్రముఖ సాహితీవేత్త అలుగుబెల్లి రామచంద్రారెడ్డి గ్రంథాన్ని ఆవిష్కరించారు. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సరళమైన భాషలో విద్యార్థుల స్థాయికి తగ్గ పద్యాలు ఈ శతకంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ లింగన బోయిన లేఖానంద స్వామి, కోమటి మధుసూదన్, మేరెడ్డి యాదగిరిరెడ్డి, భైరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ చింతోజు మల్లికార్జున్, ప్రముఖ పర్యావరణ వేత్త సురేష్ గుప్తా బండారు శంకర్, శీలం భద్రయ్య వల్లాల అచ్చయ్య పరంధాం, భీమార్జున్ రెడ్డి, శ్రవణ్, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

